19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

ఆదివారం | 7 డిసెంబరు 2025 | పేజీలు 8



# సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కొండయ్య



చీరాల మేజర్‌న్యూస్: చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రయత్నాలతో సీఎం సహాయనిధి నుండి 87 మంది లబ్ధిదారులకు రూ. 73,72,186 ఆర్థిక సహాయం అందజేశారు. ఇప్పటివరకు చీరాల నియోజకవర్గంలో 677 మందికి మొత్తం రూ. 6.58 కోట్లు సీఎం సహాయనిధి ద్వారా చేరువ చేసినట్లు అధికారులు తెలిపారు. చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నామని, అలాగే అవసరమైన వారు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చేసిన ఖర్చులకు రసీదులతో దరఖాస్తు చేస్తే పరిశీలించి ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఆరోగ్య రక్షణ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్రానికి గొప్ప తోడ్పాటుగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి అందించినందుకు బాధితులు సీఎం చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే మాలకొండయ్య గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ జనార్ధన్ మున్సిపల్ చైర్మన్ సాంబశివరావు, మున్సిపల్ నాయకులు, టిడిపి సీనియర్ నేతలు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు సహా వివిధ హోదాల్లోని కూటమి నాయకులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆదర్శాలు సమాజానికి మార్గదర్శకం

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 69వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. చీరాల పట్టణంలోని ముక్కోణం పార్క్ వద్ద శనివారం జరిగిన కార్యక్రమంలో శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, చీరాల మున్సిపల్ ఛైర్మన్ మీంచాల సాంబశివరావు, టిడిపి సీనియర్ నాయకులు గుద్దండి చంద్రమౌళి, టిడిపి పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, టీడీపీ సీనియర్ నాయకులు మల్లి రామకృష్ణ మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైయస్సార్సీపి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు బాబా సాహెబ్ డా. బి. ఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకలు వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ఆధ్వర్యంలో పట్టణంలోని రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైయస్సార్సీపి పట్టణ అధ్యక్షులుకాగిత సుధీర్ బాబు, మండల అధ్యక్షులు కోకిరాగో రెడ్డి, చేజర్ల నారాయణరెడ్డి, జోగి రాజా, చెంచయ్య పొలేసు, నక్క వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ సేవా ఆధ్వర్యంలో ...

బాపట్ల, మేజర్‌న్యూస్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు అంబేద్కర్ సేవా సమాజం అధ్యక్షులు గగ్గమల్లి కిరణ్ కుమార్ ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జమ్మలపాలెం ఫ్లై ఓవర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దగ్గు మళ్ళీ చిన్న ఆంధ్ర రాష్ట్ర నాటక రంగ అకాడమీ రాష్ట్ర డైరెక్టర్ మందపాటి ఆంధ్రయ పట్టణ ప్రెసిడెంట్ గొల్లపల్లి శ్రీనివాసరావు బహుజన కెరటాలు శ్రీరాములు ఏఎన్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు చారువాక వినయ్ రాజు అంబేద్కర్ సేవా సమాజం మహిళ అధ్యక్షురాలు అడి బుజ్జి పళ్ళం సరోజిని పల్లం జీవన్ యాతం మోజేష్ పల్లికొండ బాబురావు మారుపానంద్ కూచిపూడి ఝాన్సీ రాణి కాగిత కోటేశ్వరావు షే క్ నస్మాజా సంగీత వరప్రసాద్ పసుమర్తి యోనా తదితరులు పాల్గొన్నారు.



## వేమూరులో అంబేద్కర్ వర్ధంతి

వేమూరు, మేజర్‌న్యూస్: రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రం వేమూరులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన వాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే అత్యున్నత రాజ్యాంగాన్ని భారతదేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రూప్ అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## తాగునీటి పథకానికి రూ.75 లక్షలు మంజూరు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ పంచాయితీ రక్షిత మంచినీటి సరఫరా పథకం అభివృద్ధికి రూ 75 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నిధులతో గ్రామ ప్రజలకు మంచినీటి సరఫరా సమృద్ధిగా అందజేసేందుకు పెదపులివర్రు రోడ్డులోని న్యూ వేమవరం ఛానల్ పక్కన కొత్తగా బోర్లు ఏర్పాటు చేస్తారన్నారు. అక్కడి నుండి సుమారు రెండు కిలోమీటర్లు పైపులైన్లు ఏర్పాటు చేసి అవసరమైన నీటి మోటర్ల వినియోగానికి సంబంధించి కరెంటు డిపార్ట్మెంట్ వారికి డిపాజిట్లు చెల్లించాల్సి ఉంటుందని సాయిబాబా వివరించారు. సంపు నుండి మార్కెట్ ట్యాంకు, అద్దేపల్లి ట్యాంకులకు కొత్త పైపులైను ఏర్పాటు చేయటం తదితర పను లకు ఈ నిధులు ఖర్చు చేస్తారని ఆయన చెప్పారు. గుంటూరుకు చెందిన రక్షిత మంచినీటి సరఫరా కాంట్రాక్టర్ రాంబాబు ఈ టెండరు దక్కించు కోవడం జరిగిందని త్వరలో వేమూరు శాసనసభ్యులు మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారని ఆయన వెల్లడించారు. నిధుల మంజూరుకు సహకరించిన ఆనందబాబుకు ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని సాయిబాబా పేర్కొన్నారు. గ్రామ రక్షిత తాగునీటి సరఫరా పథకం అభివృద్ధి కోసం జల్ జీవన్ మిషన్ నిధులు విడుదలైనట్లు సాయిబాబా తెలిపారు.



## అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల నిరంతర నిఘా

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: సమాజంలో జరిగే అసాంఘిక శక్తుల కార్యకలాపాల పై పోలీసుల నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని వేమూరు ఎస్సై జి శ్రీనివాసరావు తెలియజేశారు, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు శనివారం శక్తి యాప్ టీం బృందం డ్రోన్ విజువల్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసరావు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అన్ని ప్రాంతాలను డ్రోన్ మెగా ద్వారా పరిశీలన చేయడం జరుగుతుందని తప్పు చేసిన వారు తప్పించుకోలేని విధంగా తప్పించుకోలేని విధంగా పోలీసు నిఘా నేత్రం ఉంచడం జరుగుతుందన్నారు. శక్తి యాప్ టీం ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని ఎస్ఐ శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా శక్తి యాప్ బృందాన్ని ఆయన అభినందించారు.

## భూసార పరీక్షలు వాటి ఆవశ్యకతపై అవగాహన



అద్దంకి, మేజర్‌న్యూస్: మట్టి నమూనాల సేకరణ మరియు భూసార పరీక్ష వాటి ఆవశ్యకత గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం మండలంలోని తిమ్మాయపాలెం జడ్పీ పాఠశాలలో శనివారం జరిగింది. సాయిల్ హెల్త్ ప్రోగ్రాం లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గంగాధర్ అధ్యక్షత వహించారు. స్థానిక మండలం వ్యవసాయ అధికారి కె. వెంకట కృష్ణ విద్యార్థులకు భూమి ఆరోగ్యం, భూసార పరీక్ష భూసారం యొక్క ప్రాముఖ్యతను మరియు ఏ ఏ నమూలను ఎంతెంత ఎరువులు వేయా లో భూసార పరీక్ష ద్వారా తెలుసుకోవచ్చని విద్యార్థులకు వివరించారు. ప్రత్యేక భూసార పరీక్ష కేంద్రం, బాపట్ల వ్యవసాయ అధికారి అంజినరెడ్డి మట్టి నమూనాల సేకరణ విధా నం, సేకరించినప్పుడు తీసుకొవాల్సిన జాగ్ర త్తలు, భూసార పరీక్ష వలన కలుగు ప్రయో జనా లు, పరీక్షద్వారా 12 రకాల సూక్ష్మజీవులు అయి న నేల స్వభావం, ఉదజని సూచిక, లవణ సూచిక, సేంద్రియ కర్బనం, వివిధ పోషకాల లభ్యత అయిన లభ్యత సజ్జని, ఫాస్ఫరస్, పొటా షియం, మెగ్నిషియం, సల్ఫర్, జింక్, ఐరన్ గురించి వివరించారు. పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం గురించి తెలియజేశారు.



## భజన సామ్రాట్ అవార్డు గ్రహీత సాంబశివరావుకు సత్కారం

నగరం, మేజర్‌న్యూస్: భజన సమాజం ద్వారా అనేక దేవాలయాల్లో భజన సంకీర్తనలు, ఆధ్యాత్మిక సేవలు చేసిన తాతా సాంబశివరావు అభినందనీయులని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శనివారం నగరం-శ్రీగిరిపురంలో వేంచేసిన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం కల్యాణ మండపంలో ఆయన అభిమానులు, శిష్యులు అభినందన సభ నిర్వహించారు. చెరుకుపల్లి మండలం, రాజవోలు గ్రామానికి చెందిన భజన గురువు సాంబశివరావుకు ఇటీవల హైదరాబాద్ మనం ఫౌండేషన్ సాంస్కృతిక విభాగం వారు కళాబ్రహ్మ "భజన సామ్రాట్" అవార్డు అందించిన సందర్భంగా ఆయన దంపతులను అభిమానులు, శిష్యులు సత్కరించారు. కార్యక్రమంలో బడుగు వెంకటనారాయణ, యండూరి మధుసూదనరావు, మరదాప కోటేశ్వరరావు, యనమల చెన్నకేశవులు, యల్లాప్రగడ సీతాపతి, పొన్నపల్లి సత్యనారాయణ, జంజనం హేమశంకరరావు పాల్గొన్నారు.

## సుబ్బయ్య నివాసంలో అంబేద్కర్ వర్ధంతి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: భారతరత్న, ప్రపంచ ఆర్థికవేత్త, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని జెడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు. డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం నిజాంపట్నంలోని సుబ్బయ్య నివాసంలో వర్ధంతి వేడుకలు నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం టిడిపి టౌన్ అధ్యక్షుడు ఖాదర్ బాబు, బీసీ సంక్షేమ సంఘం యువజన బాపట్ల జిల్లా అధ్యక్షులు పచ్చపట్ల గంగరాజు, బీసీ సంక్షేమ సంఘం యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, నిజాంపట్నం సొసైటీ డైరెక్టర్ కేసన మోహన్ రావు, నీటి సంఘం డీ సి వైస్ చైర్మన్ నక్కల పోల్ రాజు, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొనికి వెంకట్రావు, బీసీ సంక్షేమ సంఘం యువజన నాయకులు బడుగు శివ రాకేష్, గాలి రాజు, నర్రా వెంకటేశ్వరరావు, సుందరయ్య, శీలం కోటేశ్వరరావు, మరియు నర్రా సుబ్బయ్య యువసేన పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



చీరాల రూరల్ మేజర్‌న్యూస్: చీరాల: భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని, చీరాల మండలం ఈపూరుపాలెం కలవకట్ట వద్ద గల విద్యార్థులకు వైఎస్ఆర్‌సీపీ నాయకుడు తేళ్ల రాంబాబు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం తేళ్ల రాంబాబు మాట్లాడుతూ, సమాజంలో గొప్ప స్థాయిలోకి ఎదగడానికి, ఉన్నత విద్యను అభ్యసించడానికి డా. అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే గొప్ప స్ఫూర్తి అని తెలిపారు. విద్యార్థులు ఆ మహానుభావుడిని ఆదర్శంగా తీసుకుని ఉన్నతమైన స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు.




# పలువురిని పరామర్శించిన మంత్రి గొట్టిపాటి

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని కొప్పరపాలెం, అంబడపూడి, వేమవరం గ్రామాల్లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పలువురిని పరామర్శించారు. ముందుగా కొప్పెర పాలెం గ్రామంలో తెదేపా సీనియర్ నాయకులు గొర్రెపాటి ఆదాం అనారోగ్యంతో మరణించగా శనివారం రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ వారి ఇంటికి వెళ్లి ఆదాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులు పరామర్శించారు. అంబడిపూడి గ్రామంలో జొన్నలగడ్డ బాలచంద్రుడు సతీమణి సౌజన్య వైరల్



ఫీవర్‌తో ఇటీవలే పరమపదించగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. వేమవరం గ్రామంలో ముద్దన సాంబమ్మ ఇటీవలే వయస్సు రీత్యా అనారోగ్యంతో పరమపదించగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల సీనియర్ నాయకులు మల్లినీడి గోవిందరావు, మండల అధ్యక్షుడు ధూళిపాళ్ల హనుమంతరావు, ఆయా గ్రామ నాయకులు, మండల నాయకులు, టిడిపి కార్యకర్తలు, పలువురు ఉన్నారు.

# జల సురక్షతో ట్యాంకులు పరిశుభ్రం: ఎంపిడివో






కొమరోలు, మేజర్‌న్యూస్: జల సురక్ష మాసం కార్యక్రమం ద్వారా ట్యాంకులన్నీ పరిశుభ్రమై క్లోరినేషన్ ద్వారా శుద్ధ జలాన్ని ప్రజలకందించే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ కార్యక్రమాన్ని రూపొందించారని స్థానిక ఎంపీడీవో సానికొమ్ము సత్యం శనివారం నాడు మండలంలోని జల సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించిన సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో జెసిహెచ్ చెన్నారావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులతో కలిసి చింతలపల్లి, పుల్లారెడ్డిపల్లి గ్రామపంచాయతీలలో జరుగుతున్న జల సురక్ష మాసం కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరిగింది. కసినేపల్లి గ్రామంలోని ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్ పైకి ఎక్కి స్థానిక ఏ ఇ ని, సిబ్బందిని ట్యాంకులోకి దించి ట్యాంక్ ను శుభ్రపరిచి అనంతరం ట్యాంక్‌లో క్లోరినేషన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అలాగే గోహారపల్లె గ్రామంలో జివిఎస్ఆర్ ట్యాంకులు జల సురక్ష ను చేపట్టి, పరిసర ప్రాంతంలోని పిచ్చి మొక్కలను తొలగించి బ్లీచింగ్ చల్లించడం జరిగింది. అనంతరం ఆయా గ్రామాలలో ఐఇసి కార్యక్రమం ద్వారా గ్రామస్తులకు జల సురక్ష కార్యక్రమం పై అవగాహన కలిగించడం జరిగింది. జిల్లా కలెక్టర్ జల సురక్ష మాసాన్ని ప్రకటించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం ద్వారా అధికారులు సిబ్బందితో పర్యవేక్షణతో పాటు, పనులు జరిగేలా చూసి శుద్ధ జలాన్ని ప్రజలకు అందించేలా చర్యలు తీసుకోవడమే కాకుండా, గ్రామస్తులకు అవగాహన పరిచి తద్వారా ఒక్క మాసం శుద్ధ జలాన్ని తీసుకోవడమే కాకుండా, రెగ్యులర్ గా శుద్ధ జలాన్ని పొందడానికి సిబ్బందికి సహకరిస్తూ తమ వంతు సహాయ సహకారాలు అందించే దిశగా ప్రజలు తోడ్పాటు అందించాలని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శులు జయలక్ష్మి,మనోహర్ రెడ్డి, సచివా లయ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

# అటల్ సంకల్ప్ - మోడీ సిద్ధి యాత్రను జయప్రదం చేయండి: డాక్టర్ ఏలూరి

మార్కాపురం, మేజర్ న్యూస్: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ 100వ జయంతి పురస్కరించుకొని.. ఈ నెల 11 నుంచి 25 వరకూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న అటల్ సంకల్ప్ – మోడీ సిద్ధి యాత్ర ఈ నెల 15 న ప్రకాశం జిల్లాలో జరగనుంది. ఈ సందరరేగా యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కోరారు.. అటల్ బిహారీ వాజ్‌పేయీ భారత రాజకీయాల్లో దూరదృష్టి, సమన్వయభావానికి ప్రతీక. ఆయన కలలు కన్న సుజలాం..సుఫలాం భారత్.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో సాకారమవుతుంది.. ఈ సందేశాన్ని ప్రజలకు చేరవేయడానికి, బీజేపీ పాలనలో అమలు అవుతున్న సంక్షేమ, అభివృద్ధి



కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లేందుకు ఈ యాత్ర ఎంతో కీలకం అని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లాలో జరగనున్న కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల నుంచి పట్టణాల దాకా ప్రజల్లో ప్రజాస్వామ్య చైతన్యం పెంపొందించేందుకు, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జనహిత కార్యాచరణను ప్రజలకు చేరవేయడం లక్ష్యంగా ఈ యాత్ర కొనసాగుతుందని రామచంద్రారెడ్డి తెలిపారు. యాత్రలో భాగంగా పాదయాత్రలు, ప్రజా సమావేశాలు, ఇంటింటి ప్రచారం, అటల్ జీ జీవిత చరిత్ర, మోడీ ప్రభుత్వ ఆవిష్కరణలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఏలూరి తెలిపారు.




# రోడ్డు ప్రమాదాలపై ప్రయాణీకులకు అవగాహన

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద శనివారం రోడ్డు ప్రమాదాలపై ప్రయాణికులకు ఎస్సై వి.నాగమల్లేశ్వర రావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఆటోలో ఎక్కువగా ప్రయాణిస్తున్న ప్రయాణికులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించి, ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ఎక్కువ మందిని ఎక్కించుకున్నందుకు వారిపై యంవి చట్టం కింద కేసులు నమోదు చేయడం జరిగింది. అలాగే సైబర్ క్రైమ్‌పై రోడ్డు ప్రమాదాలపై, డ్రైవింగ్ లైసెన్స్‌లపై, ఇన్సూరెన్స్‌లపై ఆటో డ్రైవర్లకు, ప్రయాణికులకు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు అవగాహన కల్పించారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపిడిఓ



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కనినేపల్లి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక ఎంపిడిఓ ఎస్.సత్యం, డిప్యూటీ ఎంపిడిఓ జెసిహెచ్ చెన్నారావుతో కలసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకుని విద్యార్థులతో కలసి భోజనం చేయడం జరిగింది. పాఠశాలలో తరగతి గదులను, శానిటేషన్ ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జయలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు




ఉలవపాడు, మేజర్‌న్యూస్: డా.బిఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు వైయస్ఆర్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉలవపాడులోని అంబేద్కర్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్ఆర్ పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజుపార్టీ రాష్ట్ర నాయకులు కోటు కోటిలింగం, వెలిచెర్ల ధనకోటి, జిల్లా నాయకులు అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, జమ్ము మాధవ, కోటు కోటయ్య, వెలిచెర్ల చంద్రశేఖర్, కట్టా శ్రీనివాసులు, పీత రామకృష్ణ, వాయల తిరుపతి మోహన్‌బాబు, ఎంపిపి ప్రతినిధి, నియోజకవర్గ నాయకులు పాలవల్లి అమర్‌నాథ్‌రెడ్డి, మద్దసాని నవీన్ యాదవ్, మాజీ సర్పంచ్ ఆవల జయరాం తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్ : పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. చిలకలూరిపేట లోని ఆయన నివాసం వద్ద నియోజకవర్గ పరిధిలోని 43 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తుందని అన్నారు. గ్రామగ్రామాలకు వైద్య సేవలు విస్తరిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## గ్రామాల్లో గృహ వసతుల పెంపుపై చర్యలేవి

- పార్లమెంట్‌లో ఎంపి మాగుంట ప్రశ్న

ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో పర్యాటక అభివృద్ధికి గ్రామాలలో గృహ వసతులల పెంపుపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సమాధానమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో పర్యాటకం పెంపుదలకు ప్రధాన్ మంత్రి జన్ జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ప్రతి రాష్ట్రానికి రూ. 5 కోట్ల వరకు నిధులు ఇచ్చామని, ఈ పథకంలో ఆరు గ్రామాల పరిధిలో ఒక గ్రామంలో 5 నుంచి 10 ఇళ్ళకు అనుమతి ఇచ్చామన్నారు. కేంద్ర పర్యాటక శాఖ ఇంక్రిడిబిల్ ఇండియా హోంస్టే ఎస్టాబ్లిష్మెంట్ పథకంలో గ్రామాలలో నమోదైన ఇళ్ళను గోల్డ్, సిల్వర్ వర్గాలుగా నమోదు చేస్తుందన్నారు. వసతులు వంటి ఏర్పాట్లపై అన్ని మార్గదర్శకాలను ఇళ్ళ యజమానులకు తెలియజేస్తుందని తెలిపారు. దేశం మొత్తంలో గ్రామీణ ప్రాంతాలలో పర్యాట కుల కొరకు 4,880 ఇళ్ళు నమోదు కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 26 నమోదయ్యాయన్నారు. దేశం మొత్తంలో రూ.897 లక్షలు మంజూరు కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.23 లక్షలు మంజూరైనట్లు కేంద్ర మంత్రి తెలియజేశారు.



## డా.బిఆర్.అంబేద్కర్ వర్ధంతి

దర్శి, మేజర్‌న్యూస్: ఆర్థిక శాస్త్రవేత్త, రాజ్యాంగ నిర్మాత, భారతదేశ మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, బడుగు బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, భారతరత్న డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా తాళ్లూరులో డా. బి. ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళులును దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అర్పించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు మేడం వెంకటేశ్వర రెడ్డి, ఎస్. సి సెల్ నాయకులు పరిశుద్ధ రావు, అనపర్తి సుబ్బారావు, ఏఫ్రాయ్, శ్రీను మండలంలోని టిడిపి నాయకులు ఓబుల్ రెడ్డి, రమేష్, శ్రీనివాసరెడ్డి, వేణు, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇంచార్జి లు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.







# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసుల్లో నిర్లక్ష్యం వీడాలి

- బాధితులకు అండగా నిలవాలి
- నేరస్తులకు వేగవంతంగా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలి
- ఎమ్మెల్యేలు ప్రస్తావించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో
- మంత్రి డాక్టర్ స్వామి ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఎస్సి, ఎస్టి కేసుల విచారణ చేసి నేరస్తులకు శిక్షపడే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి డిబివి స్వామి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సి, ఎస్టి కేసులను సత్వరంగా పరిష్కరించే దిశగా అధికారు లు పనిచేయాలన్నారు. ఎస్సి, ఎస్టి కేసుల విషయంలో కుల ధృవీకరణ పత్రాలు లేని కారణం గా కేసులు విచారణ ఆలస్యమవుతుందని అధికారులు చెబుతున్నారన్నారు. ఎస్సి, ఎస్టి కేసుల విషయంలో అవసరమైన కుల ధృవీకరణ పత్రాలను రెవెన్యూ అధికారులు వెంటనే విచారించి మంజూరు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఎస్సి, ఎస్టి కాలనీలకు శ్మశాన భూములు సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని మంత్రి తెలిపారు. జిల్లాలో ఎస్సి, ఎస్టి కాలనీలకు శ్మశాన భూములు ప్రభుత్వ భూములు ఉంటే పరిశీలించాలని, లేకపోతే ప్రైవేట్ భూములను భూసేకరణ ద్వారా చేపట్టాలని మంత్రి రెవెన్యూ అధికారులు ఆదేశించారు. జిల్లాలో గతంలో మంజూరు చేసి అసంపూర్తిగా నిలిచిపోయిన అంబేద్కర్ భవనాలను నిర్మించడానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని మంత్రి చెప్పారు. నిలిచిపోయిన అంబేద్కర్ భవనాల అంచనాలను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఒంగోలు నగరంలో ఉన్న అంబేద్కర్ భవనాన్ని ఆధునీకరించడానికి రూ.75 లక్షలు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ ప్రజలకు గృహనిర్మాణశాఖ ద్వారా గృహాలు మంజూరు చేయడానికి అవసరమైన భూములు పరిశీలించాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని, ప్రైవేట్ భవనాల్లోని హాస్టళ్ళకు శాశ్వత భవనాలు నిర్మించ డానికి రాబోయే రోజుల్లో చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలకు శానిటేషన్ సిబ్బందిని ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి తెలియజేశారు.

### అంబేద్కర్ భవన్ ఆధునీకరణకు నిధులు మంజూరు చేయండి

**- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**



అంబేద్కర్ భవన్‌లో ఫంక్షన్ జరుపుకోవడానికి అవసరమైన ఫర్నీచర్ లేదని, భవన ఆధునీకరణకు నిధులు మంజూరు చేయాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మంత్రిని కోరారు. ట్రంకు రోడ్ విస్తరణలో హెచ్‌సిఎం స్కూలు ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహని తొలగించాల్సి ఉండటంతో ఆ ప్రాంతంలో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

### అంబేద్కర్ భవన నిర్మాణాలు పూర్తి చేయాలి

**- గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి**



గత ప్రభుత్వంలో మంజూరు చేసిన మధ్యలో నిలిచి పోయిన అంబేద్కర్ భవనాల నిర్మాణాలను పూర్తి చేయాలని గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. గిద్దలూరు నియోజకవర్గంలో ఎస్సి, ఎస్టి కాలనీలకు స్మశానాలు లేవని మంజూరు చేయవల సిందిగా కోరారు. గిద్దలూరు నియోజక వర్గంలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు.

### ఆక్రమణలకు గురైన శ్మశానాలపై చర్యలు తీసుకోవాలి

**- ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ కుమార్**

నియోజకవర్గంలోని నియోజకవర్గంలో స్మశాన భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని వాటిపై చర్య తీసుకో కోరారు. ఎస్సి, ఎస్టి కాలనీలో శ్మశాన భూములు లేవని మంజూరు చేయవలసిందిగా ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

### సంక్షేమ వసతి గృహాలకు శాశ్వత భవనాలు నిర్మించాలి

**- కనిగిరి ఎమ్మెల్యే డా. ఉగ్ర నరసింహారెడ్డి**



నియోజకవర్గంలోని ప్రైవేట్ అద్దె భవనాలలోని సంక్షేమవసతి గృహాలకు శాశ్వత భవనాలు నిర్మించడా నికి చర్యలు తీసుకోవాలని, కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంత్రిని కోరారు. నియోజకవర్గంలో ఎస్సి, ఎస్టి కాలనీలకు శ్మశాన భములు లేవని ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరు ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో నియోజకవర్గంలో ఎస్సి, ఎస్టి, బిసి హాస్టల్ ప్రైవేట్ భవనాలలో ఉంటున్నాయని, వాటి స్థానంలో సొంత భవనాలను మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

### అట్రాసిటీ కేసుల వేగవంతానికి చర్యలు తీసుకుంటాం

**- ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజు**



జిల్లాలో ఎస్సి, ఎస్టి అత్యాచార కేసులను వేగవంతంగా పరిశీలించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి వి.హర్షవర్ధన్ రాజు అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎస్సి, ఎస్టి అత్యాచార కేసుల్లో బాధితులకు నష్ట పరిహాన్ని చెల్లించడానికి తీసుకుంటామన్నారు. జిల్లాలో ఎస్సి, ఎస్టి కాలనీలో శ్మశాన భూములు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని ఎస్సి, ఎస్టి కాలనీలలో సిమెంట్ రోడ్లు, సిమెంట్ డ్రెయిన్స్ మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఎస్సి, ఎస్టి వర్గాలకు చెందిన అనధికార సభ్యులు వై. వెంకటేశ్వర్లు,పి. మనీందర్ దేవ్, ఎం.గురవయ్య, పి.సునీత, కె.అన్నోజి రావు, స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రతినిధి షేక్. మొహమ్మద్ ఖాసిం, జిల్లారెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎం.లక్ష్మా నాయక్, జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ ప్రధాన ధ్యేయం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తాళ్లూరులో శనివారం జరిగిన ప్రజా దర్బార్ లో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించారు, వారితో పాటు టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా ఈ ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. అన్ని శాఖల అధికారులు ఈ ప్రజాదర్బార్ లో పాల్గొని ప్రజల నుండి మండలం లోని అన్ని శాఖలకు కలిపి దాదాపు 225 వినతులను స్వీకరించటం జరిగిందని డాక్టర్ లక్ష్మి వివరించారు. తాళ్లూరులో జరిగిన ప్రజా దర్బార్ లో ప్రజలనుండి పలు



సమస్యలపై వినతులకు సంబందించి తక్షణం పరిష్కారమయ్యే సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ముఖ్యంగా రెవిన్యూ, పెన్షన్లు, ఇళ్ల, స్థలాలు, విద్యుత్ సమస్యలు తదితర భూ వివాదాలపై వినతి పత్రాలు స్వీకరించటం జరిగిందని ఆమె అన్నారు. అధికారులు అప్రమత్తతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, కార్యాలయం చుట్టూ తిప్పకుండా వచ్చే ప్రజా దర్బార్ నాటికి పరిష్కారం చేయాల్సిన సమస్యలను పరిష్కరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్ బి. రమణరావు , ఎంపీడీఓ పి.అజిత , విద్యుత్, ఆర్. డబ్ల్యూ. ఎస్, హౌసింగ్ మండలం లోని అన్ని శాఖల అధికారులు, మండల టిడిపి అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర నాటక రంగ కళాపరిషత్ డైరెక్టర్ ఓబుల్ రెడ్డి, మనం రమేష్, యిడమకంటి శ్రీనివాసరెడ్డి, వేణు, మండల వైస్ ఎంపీపీ యిడమకంటి వెంకటేశ్వర రెడ్డి, సొసైటీ అధ్యక్షులు సమరా, సుబ్బయ్య, రమణయ్య, కోటిరెడ్డి, క్లస్టర్లు వెంకట్రావు, నాగార్జునరెడ్డి, యూనిట, బూత్ ఇంచార్జలు, ప్రజలు పాల్గొన్నారు.






యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి ముందస్తుగా కేక్ కట్ చేసి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.






# భగీరథ కెమికల్స్ సేవలు అభినందనీయం

**సర్వేరెడ్డిపాలెంలో ఎస్‌కెఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల, కలెక్టర్ రాజాబాబు**









ఒంగోలు, మేజర్‌న్యూస్: భగీరథ కెమికల్స్ చేపడుతున్న సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. సంస్థ సిఎస్ఆర్‌లో సర్వేరెడ్డిపాలెం గ్రామంలో రూ.32లక్షలతో సురక్షిత తాగునీటి సదుపాయంతో పాటు గ్రామాన్ని దత్తత తీసుకోవడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఒంగోలు మండలం, సర్వేరెడ్డిపాలెం గ్రామంలో పి4 భాగంగా భగీరథ ఇండస్ట్రీస్ సహకారంతో ఎస్‌కెఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 18లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి ఆర్‌ఓ ప్లాంట్‌ను శనివారం కలెక్టర్ పి. రాజాబాబు, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌రావులు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతా రామయ్య, ఒంగోలు మార్కెట్ యార్డు చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, భగీరథ ఇండస్ట్రీస్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజం ప్రజలకు చాలా చేసిందని, తిరిగి సమాజానికి తిరిగి ఏదైనా చేయాలనే నినాదంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సరికొత్త పి 4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. 2023–24లో 99 లక్షలు, 2024–25లో 88లక్షలు, ఈ సంవత్స రం ఇప్పటి వరకు 32 లక్షలు భగీరథ కెమికల్స్ ప్రతి సంవత్సరం సిఎస్ఆర్‌లో నిధులు ఖర్చు చేయడం అభినందనీయమన్నారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ భగీరథ కెమికల్ ఇండస్ట్రీస్ సర్వేరెడ్డిపాలెం గ్రామంలో రూ.18లక్షలతో ఆర్‌ఓ ప్లాంట్‌ను ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. భగీరథ కెమికల్స్ యరజర్ల సర్వేరెడ్డిపాలెం, చెరువుకొమ్ముపాలెం, వెంగముక్కల పాలెం గ్రామాలను దత్తత తీసుకుని గ్రామ ప్రజలకు అవసరమైన కార్యక్ర మాలు చేపడుతున్నారన్నారు. పూర్వకాలంలో ప్రజలు బావుల్లో, చెరువుల్లోని నీటిని తాగునీటి అవసరాలకు వినియోగించే వారమని, నేటి ప్రస్తుత పరిస్థితుల్లో ఈ వినియోగించడంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే యరజర్ల, వెంగ ముక్కలపాలెంలో భగీరథ కెమికల్స్ యాజమాన్యం ఆర్ ఓ ప్లాంట్స్‌ను ఏర్పాటు చేశారని, మదర్ థెరిస్సా కాలనీ లో కుడా ఏర్పాటు చేయమని కోరితే వారు ఒప్పుకున్నారన్నారు.

**రాయితీపై పశువుల దాణా పంపిణీ...**

అనంతరం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 50 శాతం రాయితీ పై గ్రామ ప్రజలకు పశువుల దాణాను పంపిణీ చేసి, మొక్కలు నాటారు. తరువాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి కె.లక్ష్మీ ప్రసన్న, సిపిఒ సుధాకర్‌రెడ్డి, గ్రామా ప్రజలు పాల్గొన్నారు.







## చీమకుర్తిలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలో బి.ఎస్ ఎన్ ఎల్ ఆఫీస్ వెనక 1 కోటి 7లక్షలతో నిర్మించిన ప్రాధమిక ఆరోగ్యకేంద్ర ప్రారంబొత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని అనంతరం పట్టణంలో 40.43 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డులను సంతనూతల పాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ ప్రారంభించి, 61.20 లక్షలతో సిసి రోడ్డులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, కమీషనర్ రామకృష్ణ, తహసిల్దార్ ఆర్.బ్రహ్మయ్య, టౌన్ పార్టీ అధ్యక్షులు ముప్పురి చల్లమయ్య, పిఎఎస్ చైర్మన్ పునాటి వెంకట్రావు,క్లస్టర్ ఇంచార్జి కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రాంబ్రహ్మం, కందిమల్ల గంగారావు, రావిపాటి రాంబాబు జనసేన అధ్యక్షులు తాతినేని రాము, బీజేపీ అధ్యక్షులు శంకర్,కౌన్సెలర్స్ గొల్లపూడి రమాదేవి కోటేశ్వరరావు, గోరంట్ల అంజలి రామకృష్ణ, డాక్టర్ దేవి, నియోజకవర్గ మహిళా అధ్యక్షులు గంగుల శివ పార్వతి, టౌన్‌పార్టీ మహిళా అధ్యక్షులు తోపురి సుజాత, సూరంపల్లి హనుమంతరావు, కట్ట రమణయ్య, పాపిరెడ్డి, జనసేన రామకృష్ణ, రఫీ, జానీ, ఈర్ల నారాయణ, రామినేని యోగయ్య, నర్రా నాగరాజు, టిఎన్ఎస్ఎఫ్ గొల్లపూడి శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్యక్షులు అనిల్ , రఫీ, జాకీర్, కొండలు తదితరులు ఉన్నారు.

## మార్కాపురం నూతన జిల్లాగా ఏర్పాటుపై కూటమి నేతల సంబరాలు



పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం నూతన జిల్లాగా ఏర్పాటు చేయడంపై కూటమి నేతలు సంబరాలు చేసుకున్నారు. మార్కాపురం కేంద్రంగా నూతన జిల్లాగా నోటిఫికేషన్‌లో పొందుపరిచిన సందర్భంగా శనివారం స్థానిక బెల్లంకొండ సమీ పంలోని ఒంగోలు కర్నూలు ప్రధాన రహదారి ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చిత్ర పటాలకు కూటమి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ డాక్టర్ ఇమాంసా, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కార్, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లా పశ్చిమప్రాంత ప్రజల చిరకాల వాంఛ మార్కాపురం కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్, ఎరిక్షన్ బాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. మార్కాపురానికి అతి సమీపంలో ఉన్న దొనకొండ, కురిచేడు మండలాలను కూడా నూతన జిల్లాలో చేర్చాలని ముఖ్య మంత్రిని విన్నవించారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయ లక్ష్మి, మండల టీడీపీ అధ్యక్షుల దోర్నాల అంజిరెడ్డి, కల్లూరి రవికుమార్ రెడ్డి, చాతరాసి సుబ్బారావు, భార్గవ్ నాయుడు, జవ్వాజి నరసింహా రావు(శైలు) ఐలా ఏడుకొండలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూముల ఆక్రమణను పరిశీలించిన తహసీల్దార్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేరమిట్టలో ప్రభుత్వ ఇరిగేషన్ భూముల ఆక్రమణల పై శనివారం ప్రభుత్వ అధికారులు పరిశీలించారు. సర్వేనెంబర్ 25/2 పేరమిట్టలో పబ్లిక్‌వాటర్ డెవలప్మెంట్ భూమి ఆక్రమణలను ఫిర్యాదులు మేరకు సంతనూతలపాడు తాహసిల్దార్ ఎస్.ఎల్.నారాయణరెడ్డి, సర్వేయర్ ఎం.రాజేష్, సచివాలయ సిబ్బంది పరిశీలించి కొలతలు నిర్వహించారు. ఈ సందర్భంగా హద్దులు నిర్ణయించారు. కొంత భూమి ఆక్రమణకు గురైనట్టు రెవెన్యూ శాఖ గుర్తించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, ఇరిగేషన్, సర్వే శాఖ సచివాలయ సిబ్బంది పాల్గొని కొలతలు నిర్వహించారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



పొదిలి, మేజర్‌న్యూస్: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యం భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఏబీఎం పాఠశాల వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీస్ నాయకులు పలువురు మాట్లాడుతూ సమానత్వం, న్యాయం, విద్య, స్వాభిమానం కోసం ఆయన సాగించిన అచంచల పోరాటం భారత ప్రజాస్వామ్యానికి శాశ్వత దారి,దీపంగా నిలిచిందన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన మార్గం కొట్లాదిమందికి నేటికీ ప్రేరణగా మారిందన్నారు. కార్యక్రమంలో వేల్పుల సురేష్ ,ముక్కర కిరణ్ ,కరటపు అశోక్, బుదాల బెంజిమెన్ ,బుదాల కమలాకర్ ,తంగిరాల ఆఫ్రెస్ వేల్పుల చైతన్య వి ఎలీషా జి ఆరోను జి నాగులు జి రాజారత్నం గుడిపాటి ప్రసాద్ దాస్ జడ్సన్. జి మహేష్ బాబు జి సుధీర్ వి జోసెఫ్ వి నాగ చైతన్య జి సన్నీ టి దేవా వి సైమన్ రాజ్ వి అనోష్. అంథోని దిలీప్ పాల్గొన్నారు.

## కోటి సంతకాల కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొంటున్న ప్రజలు



పొదిలి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని వైసిపి రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ జనరల్ సెక్రెటరీ సానికొమ్ము శ్రీనివాసరెడ్డి అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని మాదాలవారి పాలెం గ్రామంలో 15 వ వార్డు అధ్యక్షులు గుంటూరి నాగిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల పత్రాలను శనివారం సానికొమ్ము శ్రీనివాసరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన చేస్తుందని విమర్శించారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం వలన పేదవారికి చదువులు భారంగా మారుతాయన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మీగడ చిన ఓబులరెడ్డి ,గుంటూరి పిచ్చిరెడ్డి , గుంటూరి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఈటీవీ సెక్రెటరీ కామునూరు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# సైనికుల త్యాగం మరువలేనిది: కలెక్టర్ వినోద్‌కుమార్

సూర్య ప్రతినిధి బాపట్ల

జాతీయ భద్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సైనికుల త్యాగం ఎప్పటికీ మరువలేమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. శనివారం, స్థానిక కలెక్టరేట్‌లోని వీక్షణ సమావేశ మందిరంలో సాయుధ దళాల పతాక దినోత్సవం కార్యక్రమంనకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సైనిక వెల్ఫేర్ బోర్డు చైర్మన్గా ఉండటం గర్వకారణమని ఆయన అన్నారు.



భారతదేశం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దులను కాపాడుతున్న సైన్యం, నౌకాదళం, వాయుసేన వీరజవాన్లకు గౌరవం తెలుపుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 7ను అర్మ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే గా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న జవాన్లు, మాజీ సైనికులు, వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలకు మనఃపూర్వక కృతజ్ఞతలు తెలపడానికి ఈ కార్యక్రమం ఒక ప్రత్యేక వేదికగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆర్ గుణ శీలా, బాపట్ల ఎక్స్ సర్వీస్మెన్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంస్థ రాష్ట్ర ప్రెసిడెంట్ తాండ్ర సాంబశివరావు, మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి పరుగు పందెంలో బధిరుల పాఠశాల విద్యార్థులు

అద్దంకి, మేజర్‌న్యూస్:అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం లో భాగంగా బాపట్ల జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలోని అన్ని కేటగిరీలకు చెందిన దివ్యాంగులు పాల్గొన్నారు. దివ్యాంగులకు ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఆటలు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో జిల్లాస్థాయి 100 మీటర్లు పరుగు పందెం సీనియర్ బాలల విభాగంలో ప్రథమ ద్వితీయ శ్రేణి విజేతలుగా ప్రశాంత్, జయరావ్ నిలిచారు. మరియు జూనియర్స్ బాలికల విభాగం 100 మీటర్లు పరుగు పందెంలో ప్రథమ ద్వితీయ శ్రేణిలో అద్దంకి బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు అఖిల,అమృత గెలుపొందారు. రాష్ట్ర గ్రంథాలయాలు చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ గుడిపూడి నారాయణస్వామి, బాపట్లకి చెందిన ఆర్డీవో మున్సిపల్ కమిషనర్ అధికారులు పాల్గొన్నారు.



## డాక్టర్ రంగిశెట్టి రమేష్‌బాబుకు 'విశ్వాభరణ' బిరుదు ప్రధానం



రేపల్లె, మేజర్‌న్యూస్: కళ, సాహిత్యం, ఆధ్యాత్మిక చింతన, సమాజ సేవ రంగాల్లో డా. రంగిశెట్టి రమేష్ బాబు చేసిన అపూర్వ సేవలకు విశ్వాభరణ బిరుదు ప్రధానం చేశారని ఇర్మాన్ రైల్వేస్ (ఢిల్లీ) అడిషనల్ జీఎం ఢిల్లీ తెలుగు అసోసియేషన్ ఉపా ధ్యక్షులు మెండు చక్రపాణి అన్నా రు. శనివారం రేపల్లె మండలం వడ్డీవారిపాలెం గ్రామ ంలోని సావిత్రి గణేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మహనటి సావిత్రి 90వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్-సర్వీస్‌మెన్, సాహితీ విద్వాంసులు, ఏపీఎస్ఆర్టీసీ మచిలీపట్నం డిపో మేనేజర్ పెద్దిరాజులు, సావిత్రి గణేష్ జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేదాంతం బద్రీనాథ్, ఎన్ఆర్ఐ రామన్ అబ్బు, గ్రామ ప్రెసిడెంట్ వడ్డి లక్ష్మోజీ,సంఘసేవకులు కొండవీటి ఈశ్వరరావు, కళాపీఠం ప్రధాన కార్యదర్శి బడే ప్రభాకర్, సినీ లిరిక్ రైటర్ కోసూరు మాధవ్, చంటి,లేబాక నాగేశ్వరరావు, అప్పికట్ల శ్రీనివాస్, నాగేశ్వరరావు, కోట సుబ్బారావు, అన్నం శివరామ కృష్ణ పాల్గొన్నారు.

## పిల్లల ఎదుగుదలకు చిరుధాన్యాలు దోహదం



కొల్లూరు, మేజర్‌న్యూస్: పిల్లల ఎదుగుదలకు చిరుధాన్యాలు దోహద పడతాయని ఏఎన్ఎం పద్మప్రియ అన్నారు. శనివారం స్థానిక గౌడపాలెం అంగన్వాడి కేంద్రంలో పిల్లలు ఎత్తులు బరువుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు ఎదిగే క్రమంలో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న వయసును బట్టి బరువులు పెరగాలన్న వారికి పోష్టికాహారం ఎంతో అవసరం అన్నారు. పిల్లలు పుట్టిన దగ్గరనుంచి పెరుగుతున్న వయసుకు అనుగుణంగా సమపాళ్లలో ఆహారం అందిస్తే పిల్లలు చక్కగా ఆరోగ్యంగా పెరుగుతారన్నారు. తల్లి పాలతో పాటు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే బాలామృతం గుడ్లు పాలు తప్పనిసరిగా పిల్లలకు అందించాలన్నారు. అంగన్వాడీ కార్యకర్త ఆదిలక్ష్మి మాట్లాడుతూ అంగనవాడి కేంద్రాల ద్వారా గర్భవతులకు బాలింతలకు పిల్లలకు బలమైన పోష్టికాహారం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు సుబ్బమ్మ, పార్వతీ, భాగ్యలక్ష్మి, నాగజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## అంగనవాడీ సమస్యలపై 12న కలెక్టరేట్ వద్ద ధర్నా



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ,మిగిలిన 1810 మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మార్చాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సెంటర్ నిర్వహణకు ఫైవ్ జి సిమ్ తోఫోన్లు ఇవ్వాలని కోరుతూ శనివారం హనుమంతునిపాడు సెక్టార్ సమావేశం జరిగిన సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ మినీ వర్కర్స్ అనేక సేవలు అందిస్తున్న ,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వా డీలకు వేతనాలు పెరగలేదని ,అంగన్వాడీలకు వేతనాలు పెంపు తదితర సమస్యల పరిష్కారం చేయాలని 2023 డిసెంబర్లో 12 నుంచి జనవరి21, 2026 వరకు42 రోజులపాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించాం .సమ్మె ముగింపు సందర్భంగా 2024 జూలైలో అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని , మి నిట్స్ ఇచ్చారు. కానీనేటి వరకు వేతనాలు పెంచలేదు . పై సమస్యలు పరిష్కరించాలనిఈనెల 12న జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు కార్యదర్శి రాయల మాలకొండయ్య,యూనియన్ నాయకులు సుధారాణి , రూనీ, స్వప్న , రాధమ్మ, కోటేశ్వరి. నాగమణి, సౌజన్య, పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న హ్యాండ్ బ్యాగ్ ఉపాధ్యాయురాలికి అప్పగింత



బాపట్ల, మేజర్‌న్యూస్: తన విలువైన వస్తువులు తిరిగి దొరకడంతో ఆనందం వ్యక్తం చేసిన ఉపాధ్యాయురాలు. పట్టణ పోలీసులు తక్షణ స్పందించిన తీరును అభినందించిన జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు. వివరాల్లోకి వెళితే బాపట్ల మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామంలో ఎంఎస్ టీచర్గా పని చేస్తున్న తుమాటు వరకు మారి బదో తేదీ శుక్రవారం పట్టణంలోని గడియార స్తంభం సెంటర్ ఆటో ఎక్కి పాత కరెంట్ ఆఫీస్ వద్ద దిగి తన విధులకు వెళ్లారు స్కూల్లో తన హ్యాండ్ బ్యాగ్ పోగొట్టుకున్న విషయాన్ని గుర్తించి హ్యాండ్ బ్యాగ్ లో విలువైన వస్తువులు ఇంటి తాళాలు కొన్ని కాట్లు ఉండడంతో శనివారం పట్టణ పోలీస్ స్టేషన్లో విషయం తెలియజేశారు. వెంటనే స్పందించిన పట్టణ సిఐ రాంబాబు ట్రాఫిక్ ఇంచార్జ్ కానిస్టేబుల్ సిసి కెమెరాలు పరిశీలించి సంబంధిత ఆటోను గుర్తించడంతోపాటు విచారణ జరిపి ఉపాధ్యాయురాలు పోగొట్టుకున్న హ్యాండ్ బ్యాగ్ ను స్వాధీనం చేసుకొని తిరిగి ఆమెకు అప్పజెప్పారు. తన విలువైన వస్తువులతో కూడిన హ్యాండ్ బ్యాగ్ తిరిగి దొరకడంతో పట్టణ పోలీసులను పలువురు అభినందించారు.

## కోడిపందేల స్థావరంపై పోలీసులు దాడి

చిన్నగంజాం, మేజర్‌న్యూస్ : చిన్నగంజాం మండలం పెద్దగంజాం గ్రామ శివారులో కోడిపందెం జరుగుతోందన్న సమాచారం మేరకు ఎస్సై రమేశ్ సిబ్బందితో కలిసి శనివారం దాడి చేశారు. ఈ దాడిలో ఒక కోడి, ముగ్గురు వ్యక్తులు, అలాగే కోడిపందెం డబ్బుగా వాడిన ?1,320 నగదు స్వాధీనం చేసుకున్నారు. కోడిపందేలు చట్టవిరుద్ధమని, ఇటువంటి అక్రమాలకు పాల్పడేవారిపై చర్యలు తప్పవని ఎస్సై రమేశ్ హెచ్చరించారు.



## గ్రంథాలయంలో ఆకస్మిక తనిఖీ

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ కొనుగుంట్ల కోటేశ్వరరావు శనివారం పట్టణంలోని శాఖ గ్రంథాలయాన్ని పరిశీలించారు. శాఖ గ్రంథాలయంలోని గదులను రికార్డులను పరిశీలించి గ్రంథాలయ సిబ్బందికి తగిన సలహాలు సూచనలు ఇచ్చి పాటించాలని తెలిపారు. పాఠకుల యొక్క ఇబ్బందులను తెలుసుకొని త్వరలో గ్రంథాలయమునకు నూతన భవనము నిర్మించినట్లు తెలిపారు. గ్రంథాలయానికి ఇచ్చిన స్థలాన్ని పరిశీలించి, నూతన భవన%శీ% నిర్మించిన తర్వాత పాఠకులకు కావలసిన సదుపాయాలన్నీ సమకూరుస్తామని దివ్యాంగులకు అనుకూలంగా భవన నిర్మాణం చేస్తామని తెలిపారు. గ్రంథాలయాలకు పురపాలక సంఘం నుంచి పంచాయతీ నుంచి రావాల్సిన గ్రంథాలయ సెస్ బకాయిల గురించి జిల్లా కలెక్టర్ తో చేసేస్తామని తెలిపారు.



## సొసైటీ అధ్యక్షునికి నియామకపత్రం అందజేత

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిరాల సహకార సొసైటీ అధ్యక్షులుగా నియమితులైన ఉట్టి అర్జున రావుకు ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శనివారం నియామక పత్రం అందచేశారు. కనిగిరి కెటిఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో శ్రీలక్ష్మి నరసింహస్వామికి ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం సొసైటీ అధ్యక్షునికి నియామక పత్రాలు అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని దేవస్థానం అధ్యక్షులు కుందురు తిరుపతి రెడ్డి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి రెడ్డి, సిపియం నాయకులు పిల్లి తిప్పారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, మాకినేని సాయిరాం, శ్రీనివాసులు, వెంకటప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మహిళలను గౌరవిద్దాం - హింసను వ్యతిరేకిద్దాం

కనిగిరి, మేజర్‌న్యూస్: మహిళలు బాలికలపై హింసను అడ్డుకున్న వేయా ఓలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ , డిఆర్‌డిఎ వెలుగు ఎపియం అశోక్ అన్నారు. అంతర్జాతీయ మహిళలపై హింస వ్యతిరేక దినోత్సవ పక్షోత్సవాలు సందర్భంగా శనివారం కనిగిరి పట్టణంలో డిఆర్‌డిఎ వెలుగు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలు బాలికలపై హింసకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. పారా లీగల్ వాలంటీర్ , గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, మండల సమాఖ్య అధ్యక్షురాలు నాగలక్ష్మి, వెలుగు సిసిలు ఎస్‌కెయం బాషా, కెవి రమణయ్య, సుబ్రహ్మణ్యం, వజ్రమ్మ, కనిగిరి మండల విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు, మహిళలు, గుడ్ హెల్ప్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు సమయపాలన పాటించాలి



కర్లపాలెం , మేజర్‌న్యూస్: సచివాలయం ఉద్యోగులు సమయపాలన పాటించాలని డి ఎల్ డి ఓ విజయలక్ష్మి అన్నారు. కర్లపాలెం మండలం పెదగోళ్ల పాలెం సచివాలయంను డీడీఓ సి హెచ్ విజయలక్ష్మి సందర్శిం చారు. రికార్డులను పరిశీలి ంచారు. సచివాలయం ఉద్యోగులు,గ్రామ రెవెన్యూ సిబ్బంది సమయపాలన పాటిస్తూ గ్రామస్తులకు అందుబాటులో ఉండాలన్నారు.ప్రభుత్వ సర్వేలని సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల డిప్యూటీ ఎంపీడీఓ పద్మావతి పాల్గొన్నారు


జన్మదిన శుభాకాంక్షలు
పేద ప్రజల ఆశాజ్యోతి, నిశ్వార్ధ ప్రజా నాయకులు,
నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేస్తున్న మా డైనమిక్ లీడర్,
యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి
శ్రీ గూడూరి ఎరిక్షన్‌బాబు గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
మీరు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు
మరెన్నో జరుపుకోవాలని... మరెన్నో
ఉన్నత పథవులు అధిరోహించాలని
కోరుకుంటూ..... మీ....
పయ్యావుల ప్రసాద్
మాజీ మండల పార్టీ అధ్యక్షులు,
పుల్లలచెరువు మండలం.


జన్మదిన శుభాకాంక్షలు
పేద ప్రజల ఆశాజ్యోతి, నిశ్వార్ధ ప్రజా నాయకులు,
నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేస్తున్న మా డైనమిక్ లీడర్,
యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి
శ్రీ గూడూరి ఎరిక్షన్‌బాబు గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
కాకర్ల కోటయ్య
రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి
పోట్ల గోవిందు
మండల టీడీపీ అధ్యక్షులు
పుల్లలచెరువు మండలం
బోగోలు వెంకట సుబ్బారెడ్డి
టీడీపీ సీనియర్ నాయకులు,
పుల్లలచెరువు మండలం
శనగ నారాయణ రెడ్డి
మాజీ మండల పార్టీ అధ్యక్షులు
పుల్లలచెరువు మండలం
మేడికొండ అనిల్
పుల్లలచెరువు పట్టణ అధ్యక్షులు
పుల్లలచెరువు మండలం
గజ్జెల్లి భాస్కరరావు
టీడీపీ ఆర్యవైశ్య నాయకులు
పుల్లలచెరువు మండలం

# అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం: గుమ్మడి ఏసురత్నం



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణం లోని ప్రజా వేదిక కార్యాలయంలో శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను ప్రజా వేదిక సంఘం ఘనంగా నిర్వహించింది. కార్యక్రమానికి సంఘం సభ్యులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా వేదిక వ్యవస్థాపక కార్యదర్శి గుమ్మడి ఏసు రత్నం మాట్లాడుతూఅంబేద్కర్ చూపించిన మార్గం పేదల శ్రేయస్సుకు, బలహీన వర్గాల సాధికారతకు మార్గదర్శకం. సామాజిక న్యాయం, సమానత్వం, స్వీయ గౌరవం కోసం ఆయనే రాజ్యాంగంలో బలమైన పునాది వేశారు. ప్రస్తుత సామాజిక-రాజకీయ పరిస్థితుల్లో అంబేద్కర్ ఆలోచనలు మరింత ప్రాసంగికమయ్యాయని, విద్య, ఉపాధి, రాజకీయాల్లో పిన్న వర్గాలకు సమాన అవకాశాలు లభించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రజా వేదిక సభ్యులు అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఆయన సిద్ధాంతాలను ప్రజల్లో విస్తరించేందుకు తామంతా సంకల్పబద్ధంగా పనిచేస్తామన్నారు.



## అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన తహసీల్దార్

చీరాల మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు చీరాల తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మార్వో కే. గోపికృష్ణ పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో గోపికృష్ణ మాట్లాడుతూ, అంబేద్కర్ రాజ్యాంగ రూపకల్పన దేశ ప్రజలందరికీ సమాన హక్కులు, సామాజిక న్యాయం, స్వేచ్ఛలను అందించిందని పేర్కొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తి ప్రతి ఒక్కరినీ సమానత్వం, సోదరభావంతో నడవాలని ప్రేరేపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ హరినారాయణ, ఇంచార్జి రెవిన్యూ ఇన్స్పెక్టర్ సత్యం ,విఆర్‌ఓలు రామారావు,శ్రీనివాసరావులు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ముక్కోణం పార్క్ సెంటర్‌లో ...

చీరాల, మేజర్‌న్యూస్: భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం చీరాల ముక్కోణం పార్క్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహానికి దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ అంబేద్కర్ సామాజిక న్యాయం, కుల నిర్మూలన, రాజ్యాంగ నిర్మాణంలో చేసిన సేవలను స్మరించారు. కార్యక్రమం లో కొండమూరి ప్రకాష్, గారపాటి పుష్పరాజ్, మల్లెల బుల్లిబా బు, గొర్రెముచ్చు సోనీ, ప్రియతమ్ పాల్గొన్నారు.



## అంబేద్కర్ సేవాసమితి ఆధ్వర్యంలో ...

పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: భారతరత్న ,నవ భారత రాజ్యంగ ప్రదాత, బడుగు బలాహీన వర్గాల ఆశా జ్యోతి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా పిట్టలవానిపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళిలు అర్పించిన అంబేద్కర్ సేవాసమితి అధ్యక్షులు కంచర్ల అవినాష్, మండే విజయ్ కుమార్, మోదుగుల శంకర్ రెడ్డి, సుబ్బారావు, చెరుకూరి ఆనందమోహన్, కంచర్ల ప్రకాష్ రావు, తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ మహా పరినిర్వాన దివాస్ నిర్వహణ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలోని భారత స్వాతంత్ర్య సమరయోధుడు భారతరాజ్యాంగ నిర్మాత దళిత బలహీన వర్గాల వికాసానికి పాటు పడిన మహానేత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సంద ర్భంగా పూలమాలవేసి ఘన నివాళి అర్పి ం టచిన మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి గారు ఈ కార్యక్రమంలో సొసైటీ సింగిల్ విండో అధ్యక్షులు కుందూరు నారాయణరెడ్డి, క్లస్టర్ ఇంచార్జి గాయం తిరుపతిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు కోటపాటి శేషయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు,మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ చీకటి వెంకటసుబ్బయ్య, రైతు అధ్యక్షులు కందుల వెంకట సుబ్బారెడ్డి, మండల కార్యదర్శి సుమిత్ర తిరుపతిరెడ్డి ఎంపీటీసీఉడుముల సుబ్బారెడ్డి హనుమంతునిపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, హాజీపురం నీటి సంఘం ఉప అధ్యక్షులు గాయం సుబ్బారెడ్డి, హాజీపురం బూత్ కన్వీనర్ గాయం రామిరెడ్డి, ఎస్సి నాయకులు తాత పుడి బుజ్జి తిమ్మారెడ్డిపల్లె సర్పంచ్ కూడలి దశరథ, హనుమంతుని పాడు ఉప సర్పంచ్ కత్తి కిషోర్, ఐ టీడీపీ అధ్యక్షులు యేండ్లూరి అశోక్, కత్తి మతయ్య, ఎలనాటి ప్రభుదాస్,దుగ్గిరెడ్డి అంకిరెడ్డి,నిరీక్షణ కొదమల కృపయ్య రావినూతల కిషోర్ గంటా హరనాథ్ రెడ్డి ఉస్తేలా బెంజిమెన్ గడ్డం తిరుపతయ్య పగడాల శ్రీరాములు రెడ్డి సుంకిసాల కృపయ్య బెల్లం కొండా నాగూర్ కొమర్ల అచ్చయ్య కంది లాజారస్ కత్తి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మన దేశపు రాజ్యాంగం నిర్మాత అంబేద్కర్ మేధస్సుకు గొప్ప నిదర్శమని టిడిపి నాయకులు, అగ్నికుల క్షత్రియ కార్పొరే షన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ తెలి యజేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అం బేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు నిజాం పట్నం తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో శనివారం రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలదండలు వేసి జోహార్లు అంటూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, కన్నా నరసింహారావు, జి. సాల్మన్ రాజు, జి. సత్యం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాధికారమే అంబేద్కర్ అసలైన నివాళి



అద్దంకి మేజర్‌న్యూస్: మాల మహానాడు మాల ఉద్యోగుల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బంగ్లా రోడ్ లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 69వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వచించారు. ఈ కార్యక్రమానికి మాల మహానాడు అధ్యక్షుడు అంకం కిరణ్ కుమార్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో సంతమాగులూరు ఎం ఈ ఓ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక భారతదేశ చరిత్రలో అంబేద్కర్‌కు అత్యంత ప్రాముఖ్యం ఉంది. దేశ జనాభాలో పదిశాతం ఉన్న అగ్రవర్ణాలవారు, తొంభైశాతం ఉన్న అణగారిన వర్గాల ప్రజల మెదళ్లకు బానిస సంకెళ్లు వేసి తరతరాలుగా వారితో వెట్టిచాకిరీ చేయించుకున్నారు. కార్యక్రమంలో అమర్నాథ్, కోంద్రు వీరాంజనేయులు, ఎర్రమోత నాగయ్య, కోరే సురేంద్రనాథ్, నాగేశ్వరరావు, వంశీకృష్ణ, హనుమంతరావు, జి ఆనంద్, కోటేశ్వరరావు రాజు, శ్రీనివాసరావు, రాజేష్, నాగేశ్వరరావు, సుబ్బారావు, రాజశేఖర్, నాగరాజు, చెల్లి బాబురావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మం డల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాల యం ఆవరణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ విగ్రహానికి 69వ వర్ధంతి సం దర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పి ంచిన ఎంపీడీవో సిహెచ్ శేఖర్ మరియు అధి కారు లు సిబ్బంది ఘన నివాళులు అర్పించారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం పేద,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,భారతరత్న డాక్టర్ బి.అర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.సందర్భంగా ఆయన చిత్ర పటానికి మునిసిపల్ కమీషనర.జి.రఘునాథ రెడ్డి పూల మాలలతో వేసి నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యస్ .యస్ .అర్ .కృష్ణా రెడ్డి ,ఇంచార్జి మేనేజర్ అబ్దుల్ జబ్బార్ ,అసిస్టెంట్ ఇంజనీర్ సి.హెచ్.శ్రీనివాసరావు ,శానిటరీ ఇన్స్పెక్టర్ చేవూరి కరుణా, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాలలో ...

డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు అసోసియేట్ డీన్ డాక్టర్ డి డి స్మిత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి రవిబాబు డాక్టర్ కె వి ఎస్ రామిరెడ్డి డాక్టర్ బి శ్రీనివాసులరెడ్డి డాక్టర్ ఎస్ విష్ణువర్ధన్ డాక్టర్ కే లావణ్య డాక్టర్ డి విజయ్ కుమార్ డాక్టర్ బి రాజ్ కిరణ్ ఇన్చార్జి ఓఎస్ఏ విద్యార్థినీ విద్యార్థులు పద్మ తులసి గారు ఏవో తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ ఆధ్వర్యంలో...

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా శనివారం పట్ట ణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు దాసి నాగేశ్వరరావు ఏఐటియుసి జిల్లా నాయకులు ముత్తిరెడ్డి శ్రీనివాసరావు మున్సిపల్ యూనియన్ నాయ కులు సుబ్బారావు సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వరావు ఫణీంద్ర నరసింహ మురళి ఎం జాన్సన్, ఖమ్మం పార్టీ హనుమంత ఎలుక కొండలు మామిడి భక్తుల వెంకటేశ్వరరావు కీర్తి వెంకటేశు కోకి ఏడుకొండలు రెడ్డి కీర్తి సాంబయ్య రాముడు బీ శ్రీను పాల్గొన్నారు.



## మాజీ సైనికుల ఆధ్వర్యంలో ...

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ సైనికులు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు రాష్ట్ర గౌరవ సలహాదారుల శంకర్రావు అసోసియేషన్ ఉపాధ్యక్షులు తలికొండ వెంకటకృష్ణారావు షేక్ మొహీనుద్దీన్ జిల్లా సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావు కొలసాని వేణుగోపాల్ కోకి ధర్మారెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన షేక్ జిలాని

చీరాల మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చీరాల అంబేద్కర్ భవన్ వద్ద దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని మాట్లాడుతూ భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించి బడుబడుగు బలహీన వర్గాలను అందాలమెక్కించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. వెనుకబడినబడిన వర్గాల అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా శ్రమించిన మానవతా మూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. ఇటువంటి వ్యక్తి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాల్సిన అవసరం కచ్చితంగా ఉందని చెప్పారు. షరీఫ్, బుజ్జి, అబ్దుల్ సమద్, కరీముల్లా పాల్గొన్నారు.



## మెరిట్ విద్యార్థినులకు రూ.10 వేలు పారితోషకం

చీరాల మేజర్‌న్యూస్: పర్చూరురోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ తరపున స్థానిక గర్ల్స్ హైస్కూల్‌లో శనివారం క్లబ్ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, గత సంవత్సరం 10వ తరగతిలో ప్రథమ (SK% సమీరా) మరియు ద్వితీయ (లక్ష్మీ ప్రసన్న) స్థానాలు సాధించిన ఇద్దరు విద్యార్థినులకు పారితోషకం అందించారు. రోటరీ సభ్యులు కోటా శ్రీనివాసరావు ప్రసన్న దంపతులు ఒక్కొక్కరికి రూ. 5,000 చొప్పున మొత్తం రూ. 10,000 పారితోషకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా, అధ్యక్షులు కృష్ణమోహన్ విద్యార్థినులకు రాత పుస్తకాలు అందజేసారు. పాఠశాల అభివృద్ధికి రోటరీ క్లబ్ సహకారం కొనసాగుతుందని తెలిపారు. ఈ సేవలను పాఠశాల యాజమాన్యం అభినందించింది. కార్యక్రమంలో నాగబైరు శ్రీనివాసరావు, పాబోలు వెంకటేశ్వర్లు, కాసా అశోక్ పాల్గొన్నారు.



## పంటలు పరిశీలించిన వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్

చీరాల రూరల్ మేజర్‌న్యూస్: చీరాల మండలం కావూరి వారి పాలెంలో శనివారం ప్రొఫెసర్ బృందం పంట పొలాలను సందర్శించింది. గ్రామంలో సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను పరిశీలించిన ప్రొఫెసర్లు, పంటలో కనిపిస్తున్న తెగుళ్ల పరిస్థితిని అధ్యయనం చేసి, వాటి నివారణకు అవసరమైన పురుగుమందుల వినియోగం, ఎరువుల వేయాల్సిన దశలు, పంట సంరక్షణ చర్యలపై రైతులకు స్పష్టమైన సూచనలు అందించారు. ఈ సందర్శనలో చీరాల వైయస్సార్ రైతు విభాగ అధ్యక్షులు కావూరి రమణారెడ్డి, ప్రొఫెసర్ కిరణ, మౌనిక, విజయప్రకాశ్‌తో పాటు గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.



## రైతులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం, బొమ్మనంపాడు గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ లావాదేవీల పై కళాజాత వీధి నాటకం శనివారం జరిగింది. నాబార్డ్ వారి సౌజన్యంతో ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఒంగోలు వారు నగదు రహిత లావాదేవీలపై, వ్యవసాయ రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు, గృహ రుణాలు, వ్యాపార మొదలగు వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకట రామయ్య (బాబు)మరియు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ సృష్టికర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బిఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సలోమాన్ రాజు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు అక్కి శ్రీనివాసులు రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కారంపూడి వెంకటేశ్వర్లు, చిట్టి నరసింహారావు, రాజకుమార్, ఐటిడిపి నాయకులు దేవా, మోటుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ముక్కు కోటిరెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షులు పిన్నిక బాలకోటయ్య, మండల నాయకులు బత్తుల తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ సోము చౌడారెడ్డి, మాజీ ఎయంసి డైరెక్టర్ రావూరి వెంకటరెడ్డి, వెలిగండ్ల పార్టీ అధ్యక్షులు కె.కృష్ణారావు, యూత్ నాయకులు అనిశెట్టి





సుబ్బారావు, ఎఓ పండు, యంఆర్‌పియస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ అడుగుజాడల్లో యువత ముందుకు సాగాలి**

**– గుడిపాటిపల్లి సర్పంచ్ కటికల**

మండలంలోని గుడిపాటిపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని గుడిపాటి పల్లి సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం అన్నారు. గుడిపాటి పంచాయతీలోని అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ పార్టీ నాయకులతో కలసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పాపాబత్తిన నాగేశ్వరరావు, రిటైర్డ్ హెడ్మాస్టర్ కోలా సాల్మన్ రాజ్, గోన దేవసహాయం, పరశపోగు దేవదానం, బత్తుల వెంకటరమణ, కిట్టయ్య, పాపాబత్తిని రాజారావు, గోన వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్





గిద్దలూరు, మేజర్‌న్యూస్: డా.బిఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా గిద్దలూర మున్సిపాలిటీ ఆఫీస్ దగ్గర ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు, మాల ఉద్యోగులు జెఎసి మెంబర్ జి.శామ్యూల్, ఎస్సీ, ఎస్టీ మెంబర్ పి.జయరావు, పి.కృపా రక్షణ యూనియన్ బ్యాంక్ మేనేజర్, యం.యే సురత్నం, ఆర్‌యంపి డా.పి.శ్రీను, జర్నలిస్టులు రేఖ, నెమలిగుండం, డి.ఓబులు, ప్రసాద్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

**అణగారిన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డా.బిఆర్.అంబేద్కర్ పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన తిరుపతి జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లో పి.రాజశేఖర్ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్‌తో కలసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర సమరయోధుడు రాజ్యాంగ నిర్మాత రచయిత దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత అణగారిన వర్గాల్లో అసాంఘీక రాజకీయ చైతన్యం కలిగించిన నిత్యసాహసశీలి అంబేద్కర్ అన్నారు.



## సమానత్వాన్ని నెలకొల్పిన మహనీయుడు అంబేద్కర్: ఎంపిపి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: సమాజంలో అందరూ సమానమనే నినాదంతో ప్రపంచాన్ని మేల్కొల్పిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎంపీపీ దావూరి లలిత కుమారి అన్నారు. స్థానిక భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం సామాజిక వేత్త మాత్రమే కాదు అని మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి అని, ఆయన జీవిత చరిత్ర అందరూ తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకట లలిత మల్లేశ్వరరావు, ఎంపీడీవో ఎస్.వెంకట రమణ, ఎంఈఓ నీలం దేవరాజు, డిప్యూటీ ఎంపీడీవో విజయబాబు, ఏవో సిహెచ్.జలజ, ఏఈ పిఆర్ సేతు రామచంద్ర రావు, కార్యాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి సాయం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని నక్షత్ర నగర్ గ్రామానికి చెందిన 6 వ తరగతి విద్యార్థి వల్లభనేని చైతన్య ఇటీవల కాలంలో డ్రైనేజ్ కాల్వలో పడి ప్రమాదవశాత్తో మృతి చదిన సంఘటన మండల యావత్‌ప్రజలకే కాక మండలములో ఉన్న ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల విద్యార్థులకు ,ఉపాధ్యాయులకు, ఎంతగానో బాధ కలిగించిన సంఘటన. ఈ సందర్భంగా మృతి చెందిన కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో నిజాంపట్నంలో ఉన్న ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో స్కూల్లో ఉన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం నుండి విరాళంగా రూ 25 వేల రూపాయల నగదును శనివారం మండల విద్యాశాఖ అధికారి జి. శేషు గోపాలానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఇంతటి మానవత్వం చూపిన స్కూల్ విద్యార్థులను, ఉపాధ్యాయులను, యాజమాన్యాన్ని అభినందించిన ఎంఈఓ 1 ఆర్. శోభా చంద్, జి. శేషగోపాలంలు ఈ కార్యక్రమంలో యాదవపాలెం ఉపాధ్యాయులు ఎన్. సుబ్బారావు, ఆక్స్ఫర్డ్ విద్యార్థులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన వైసిపి నాయకులు



చీరాల, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం చీరాల మున్సిపాలిటీ పరిధిలోని ముక్కోణం పార్క్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ కాంస్య విగ్రహానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గంలోని వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు మాట్లాడుతూ, రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## విజన్ బిల్డింగ్‌పై శిక్షణ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: వెలుగు సంఘాల అభివృద్ధికి విజన్ బిల్డింగ్ కీలకమని డీపీఎం రవీంద్ర, సుబ్బారావు అన్నారు. మండలంలోని వెలుగు డీఆర్డీ ఆధ్వర్యంలో, ఏపీఎం సుబ్బారావు పర్యవేక్షణలో గత నాలుగు రోజులుగా ఏపిఎంలు రమేష్, త్యాగరాజు నేతృత్వంలో నిర్వహించిన విజన్ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమం శనివారం కొనసాగింది. ఈ శిక్షణలో ఏడు మండలాల నుంచి వచ్చిన సిబ్బంది, ఏపీఎంలు, ఇద్దరు సీసీలు, అకౌంటెంట్‌తో పాటు మండల గ్రామ సంఘ అధ్యక్షులకు ప్రత్యేక శిక్షణ అందించారు. శిక్షకులు మాట్లాడుతూ సంఘం మరియు సభ్యులందరికీ స్పష్టమైన విజన్ ఉండాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. ఒక గ్రూపు ఐక్యతగా అభివృద్ధి చెందాలంటే లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటిని సాధించడానికి వ్యూహాలు సిద్ధం చేసుకోవడం అత్యంత ముఖ్యమన్నారు. సమూహ అభివృద్ధికి ప్రతి సభ్యురాలు చురుకుగా భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రవీంద్ర, ఏపిఎం సుబ్బారావు, రమేష్, త్యాగరాజు, రవి, మండల సమాఖ్య అధ్యక్షులు శారదమ్మ, సీసీలు స్వామి, శ్రీలక్ష్మి, మాధవి పాల్గొన్నారు.

# మంత్రి అనగాని సారథ్యంలో రహదారులకు మహర్దశ





రేపల్లె, మేజర్‌న్యూస్: తీరప్రాంతంలో తారు రోడ్లు తళతళా మెరుస్తున్నాయి. గుంతల రోడ్ల కష్టాలు తీరుతున్నాయి. అభివృద్ధి సాధకుడు మంత్రి అనగాని సత్యప్రసాద్ సారథ్యంలో రేపల్లె నియోజకవర్గంలో రహదారుల రూపురేఖలు మారుతున్నాయి. నియోజకవర్గంలో ధ్వంసమైన రోడ్ల అభివృద్ధితో పాటు స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి దాదాపు 100 ఏళ్లుగా రోడ్లు లేని మారుమూల గ్రామాల్లో సైతం కొత్తగా రోడ్ల నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయిస్తున్నారు. స్వాతంత్యానికి పూర్వం నుంచి అంటే 100 ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేని బండికాయలమోటు గ్రామ ప్రజల ఇబ్బందులను గమనించిన మంత్రి అనగాని రూ.3 కోట్ల 50 లక్షల ఏ ఐ ఐ బి గ్రాంట్ నుంచి నిధులు మంజూరు చేయించారు. ప్రస్తుతం బండికాయలమోటు గ్రామానికి నూతన రోడ్డు నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయి. అలాగే మంత్రి అనగాని చొరవతో వందేళ్లుగా సరైన రోడ్డుకు నోచుకోని పోటుమెరక గౌడపాలెం గ్రామానికి కోటి రూపాయల డీఎంఎఫ్ నిధులతో నూతన రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తమ వందేళ్ల రోడ్ల కల సాకారం అవుతుండంతో బండికాయలమోటు, పోటుమెరక గౌడపాలెం గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీరప్రాంతం రేపల్లె నియోజకవర్గంలో పల్లె పల్లెనా నిర్మితమవుతున్న బీటీ రోడ్లు, సీసీ రోడ్లతో గుంతల రోడ్ల కష్టాలు తీరుతున్నాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి అంటే అనగాని...అనగాని అంటే అభివృద్ధి రేపల్లె నియోజకవర్గ ప్రజానీకం ముక్త కంఠంతో నినదిస్తోంది. శతాబ్ది కాలం నుంచి రహదారుల లేకఇబ్బందులు పడుతున్న మా గ్రామాలకు రహదారులు ఏర్పాటు చేసిన మంత్రి అనగాని సత్యప్రసాద్ కు ఆయన సోదరులు అనగాని శివప్రసాద్ కు జీవితాంతం రుణపడి ఉంటామని ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు.



## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి: కలెక్టర్

**సూర్య ప్రతినిధి బాపట్ల**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని స్ఫూర్తిగా తీసుకుని ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం కలెక్టరేట్ ఆవరణలోని ఈ టి సి వద్ద శనివారం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ప్రజాస్వామ్య దేశంగా ఎదుగుతున్న భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని ప్రశంసించారు. పేద కుటుంబం నుంచి వచ్చిన అంబేద్కర్ ఉన్నత స్థాయికి ఎదగటమే గాకుండా భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించగల గొప్ప మేధావిగా ఎదిగారని వివరించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని జె.రాజదిబోరా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## సెయింట్ ఆన్స్‌లో ఒయాసిస్ ఆటోమేషన్ ఎంపికలు

వేటపాలెం, మేజర్ న్యూస్: మండలంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీకి చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థుల కోసం ప్రముఖ కోర్ కంపెనీ ఒయాసిస్ ఆటోమేషన్ టెక్నాలజీస్ శనివారం ప్రాంగణ ఎంపికలను నిర్వహించింది. ఈ విషయం కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ప్రకటనలో తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. జగదీష్ బాబు మాట్లాడుతూఈసీఈ విభాగానికి చెందిన 120 మంది, ఈఈఈ విభాగానికి చెందిన 40 మంది వ్రాత పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. వీరిలో ఈసీఈ 90 మంది, ఈఈఈ 28 మంది ఫైనల్ ఇంటర్వ్యూకు అర్హత సాధించినట్లు వెల్లడించారు. ప్రాంగణ ఎంపికల అధికారి ఎన్. పూర్ణచంద్రరావు మాట్లాడుతూ సెలెక్ట్ అయిన విద్యార్థులకు సంవత్సరానికి రూ.3 లక్షల జీతంతో పాటు ఇతర అలవెన్సులు కూడా అందించనున్నట్లు తెలిపారు.

## ప్రపంచానికి మార్గదర్శకులు అంబేద్కర్



రేపల్లె, మేజర్ న్యూస్: ప్రపంచంలో అత్యుత్తమ రాజ్యాంగాలలో ఒకటిగా పేరొందిన భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దిన శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వైయస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షులు కరేటి శేషగిరి అన్నారు శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వర్ధంతిని పుష్కరించుకొని తాలూకా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా శేషగిరి మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ముఖ్యంగా దళితులు, వెనుకబడిన వర్గాలకు విద్య, హక్కులు, అవకాశాలు అందేలా ఆయన చేసిన పోరాటాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని తెలిపారు. అంబేద్కర్ రూపొంది ంచిన రాజ్యాంగం ప్రపంచంలో అత్యంత సమగ్రంగా, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించే గ్రంథంగా నిలిచిన విషయాన్ని వారు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి





రేపల్లె, మేజర్‌న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి నీ పరిష్కరించుకొని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం తాలూకా సెంటర్లో గల అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన నేడు అందరం ఓటు హక్కును వినియోగించుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



అద్దంకి, మేజర్‌న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అద్దంకి పట్టణంలో గల బంగ్లా రోడ్డు అంబేద్కర్ విగ్రహమునకు పూలమాలతో ఘనమైన నివాళులర్పించడమైనది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్య వేదిక అధ్యక్షులు జ్యోతి రమేష్ ఆధ్వర్యంలో 35 మంది పేద మహిళలకు పెద్దల చేతుల మీదగా చీరల పంపిణీ చేశా రు. కార్యక్రమమునకు జ్యోతి రమేష్ అధ్యక్ష త వహించగా డాక్టర్ ఉబ్బా దేవ పాలన మాట్లాడుతూ నాటి సమాజంలో అంటరా నితనం అస్పృశ్యతలను నిర్మూలించడానికి చదువే ఆయుధంగా, లక్ష్యంగా పెట్టుకొని భారత దేశ రాజ్యాంగంలో ప్రధాన పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుడని అన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ ఏడి కసుకుర్తి బ్రహ్మయ్య, చెన్నుపాటి రామాంజనేయులు కొమ్మలపాటి బుజ్జి, లెక్చరర్ బుజ్జిబాబు, సందిరెడ్డి శ్రీనివాసరావు, బందారు చంటిబాబు, పసుమర్తి చిన్నకోటయ్య, మంద జోసెఫ్, అంకం నాగరాజు, మంద జోసెఫ్, మురళి, రాధా కృష్ణ, హనుమంతరావు పాల్గొన్నారు..



## సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్‌పై అవగాహన

అద్దంకి , మేజర్‌న్యూస్: శింగరకొండ పాలెం గ్రామం లో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలలో భాగంగా 6 వ రోజు సెమినార్ టాపిక్ "సాలిడ్ వేస్ట్ మానేజ్మెంట్ " గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మరియు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చింది లక్ష్మీ శ్రీనివాసరావు మాట్లాడడం జరిగింది. ఈ యూనిట్ 2 – 50 వాలంటీర్స్ క్యాంపు లో అద్దంకి మున్సిపల్ కమీషనర్ రవీంద్ర సాలిడ్ వేస్ట్ మానేజ్మెంట్ గురించి వివరించారు. కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా డాక్టర్ వేటి ప్రసాద్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఇంచార్జ్ షర్మిల రాణి, రాజశేఖర్, అశోక్ కుమార్, శికామణి, మస్తాన్ వలి, గంగయ్య పాల్గొన్నారు.



## తెదేపా ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గం శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు అద్దంకి పట్టణములోని బంగ్లా రోడ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. భారతదేశానికి ఆత్మగా నిలిచి రాజ్యాంగాన్ని అందించిన భారతరత్న బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేడు సమాజంలో పేదలకు, బడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందంటే, వారి స్వరం బలంగా వినిపిస్తుందంటే, వారు తగిన రక్షణ, గౌరవం పొందుతున్నారంటే దానికి కారణం అంబేద్కర్ రాజ్యాంగం. అణగారిన వర్గాల్లో సాంఘిక, రాజకీయ, విద్యా చైతన్యాలను రగిలించిన స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుందాం. రాజ్యాంగం హక్కులతో పాటు బాధ్యతలనూ పాటించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి. అని పలువురు తెదేపా నేతలు అన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్ : రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని సంతరావు గ్రామ అంబేద్కర్ సెంటర్‌లో శనివారం ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంతరావు యూనియన్ బ్యాంక్ మేనేజర్ అశ్విన్ విమల్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ వై.అశోక్, దేవతోటి నాగరాజు, డి.రాజేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, తెచ్చిన సామాజిక సంస్కరణలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సమర్, ఉదయ్, వంశీ, నవీన్, వెంకట్ సహా అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## తహసీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి

చిన్నగంజాం మేజర్ న్యూస్ : రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకొని చిన్నగంజాం రెవెన్యూ కార్యాలయంలో శనివారం ఘనంగా నివాళులర్పించారు. తహసీల్దార్ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని విఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ట్రేడ్ లైసెన్స్‌లు వంద శాతం వసూలు చేయాలి

### కమర్షియల్ యూజర్ ఛార్జీల వసూళ్లు పెంచాలి

### శానిటేషన్ సిబ్బందికి కమిషనర్ వెంకటేశ్వరరావు ఆదేశాలు

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని వివిధ రకాల వ్యాపార సంస్థల అన్నింటికి ట్రైడ్ లైసెన్స్‌లు విధించి, వాటి వసూళ్లలలో వందశాతం పురోగతి సాధించాలని ఒంగోలు నగరపాలక సంస్థ శానిటేషన్ సిబ్బంది, సచివాలయ శానిటేషన్ సెక్రటరీలను నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావు ఆదేశించారు. ఆయా విభాగాల సిబ్బందితో శనివారం కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిల్‌హాలులో ఆయన సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు వసూలు అయిన ట్రైడ్ లైసెన్స్‌లు, మిగిలిన లక్ష్యాల గురించి దిశానిర్దేశం చేశారు. కమర్షియల్ యూజర్ చార్జీల వసూళ్లను పెంచాలని సూచించారు. నగరంలోని అన్నీ హాస్పటల్స్, కళ్యాణ మండపాలు, హెూటల్స్, ఇతర వాణిజ్య సముదాయాలన్నింటికి వందశాతం కమర్షియల్ యూజర్ చార్జీలు వేసి, వసూలు చేయాలని సూచించారు. నగరంలో పారిశుధ్యం మెరుగుపరచాలని ఆదేశించారు. పారిశుధ్యం మీద సిబ్బంది నిఘా ప్రతిరోజు ఉండాలని చెప్పారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ రాం భూపాల్‌రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ వైష్ణవి, శానిటరి సూపర్ వైజర్ ఎన్ పిచ్చయ్య, ఇన్స్‌పెక్టర్లు షేక్ బాబ్జీ, మిరియం శ్రీను,ఆంజనేయులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళులు



చీమకుర్తి, మేజర్‌న్యూస్ : ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో చీమకుర్తి పోలీస్ స్టేషన్ వద్ద అణగారిన కులాల ఐక్యవేదిక(జేఏసీ) వ్యవస్థాపక అధ్యక్షులు పేరం శ్రీనివాసరావు అధ్యక్షతన అంటరానితనం అసమానుతులపై పోరాడి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహంకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కె ఎన్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుడ్డు వెంకటరావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య,జేఏసీ మండల అధ్యక్షులు బండ్ల కొండలరావు,జేఏసీ నాయకులు మర్రి లక్ష్మీనారాయణ,జేఏసీ ఉపాధ్యక్షులు దగ్గు సిద్దయ్య,జేఏసీ కార్యదర్శిలు షేక్ జంషీర్,పాలపర్తి శ్రీకాంత్, కెఎన్ పి ఎస్ నాయకులు ఆర్.రాంబాబు,ఎద్దు విజయ్ కుమార్,మట్టికుంట రామాంజనేయులు, కడియం అంజయ్య,అల్లడి పవన్,చావబత్తిన రాజేష్, తుమ్మ అఖిల్, పి.కిషోర్,అల్లరి రవి,జేఏసీ నాయకులు కోటా రాములు, పేరం తిరుమల,కట్టా శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట**

**ఒంగోలులో ఘనంగా డా బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు**

**ఘన నివాళులర్పించిన మంత్రి స్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల, బిఎన్,కలెక్టర్, దళిత సంఘాలు**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు, అట్టడుగు వర్గాల హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం ఒంగోలు నగరంలోని హెచ్‌సిఎం సెంటర్‌లోని ఆయన విగ్రహానికి మంత్రితో పాటు కలెక్టర్, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు, నగర మేయర్ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి డిబివి స్వామి మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గంలోని బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందన్నారు. కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం అవిశ్రాంతంగా కృషిచేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ దిశగా ప్రపంచానికే ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని దేశానికి అంబేద్కర్ ఇచ్చారని, ఆయన స్ఫూర్తితో ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందని చెప్పారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ ప్రస్తుత విగ్రహం పాతదైనందున ట్రంక్ రోడ్డు విస్తరణ అనంతరం ఈ ప్రాంతం లోనూ, అంబేద్కర్ భవనం వద్ద కూడా కాంస్య విగ్రహాలను పెట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం అంబేద్కర్ అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. ప్రపంచం మొత్తం మేధావిగా కొనియాడుతున్న ఆయన ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, డిఆర్ఒ బి.చిన ఓబులేసు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎం.లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్ నాయక్, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు, ఒంగోలు మార్కెట్ యార్డ్ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు వెంకట్రావు, దళిత సంఘాల నాయకులు నీలం నాగేంద్రరావు, బిల్లా చెన్నయ్య, చప్పిడి వెంగళరావు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించాలి: కలెక్టర్



సూర్యప్రతినిధి, బాపట్ల: విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం, స్థానిక పురపాలక సంఘం ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్, రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి. గ్లోరియ, బాపట్ల మునిసిపల్ కమీషనర్ రఘునాథ్ రెడ్డి, దివ్యాంగుల సంఘ నాయకులు, కలసి జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో బాపట్ల ప్రభుత్వ బధిరుల పాఠశాల విద్యార్థినులచే వందేమాతర గీతాన్ని సైగల ద్వారా ఆలపించారు. ఈ కార్యక్రమం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి, విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో 32 వేల మంది వివిధ వర్గానికి చెందిన దివ్యాంగులు ఉన్నారని, వీరు రాష్ట్ర ప్రభుత్వం అందించే పెన్షన్లు పొందుతున్నారన్నారు. వీరికి వివిధ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వాలు అండగా నిలుస్తున్నాయని అన్నారు. అవసరమైన వారికి పరికరాలు అందజేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన వికలాంగుల హక్కుల చట్టం జిల్లాలో పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీలు, పంచాయతీలలో ప్రభుత్వ స్థలములో ఏర్పాటు చేయబడిన షాపుల కేటాయింపులో 5% రిజర్వేషన్ అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలో వీరికి ప్రభుత్వ ఉద్యోగాలలో 100% రిజర్వేషన్ అమలు అయ్యేలా ప్రత్యేక నియామక ప్రక్రియను కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి వారికి అవసరమైన రంగాల్లో శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సొంత స్థలం కలిగి ఇల్లు లేని వారికి గృహ నిర్మాణ శాఖ ద్వారా ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. అలాగే జీవితంలో స్థిర పడేలా ఆర్థిక తోడ్పాటు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వేడుకలు క్రీడలు ఏర్పాటు చేయడమైనదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఈ క్రీడలు పాత జిల్లాలలో ఏర్పాటు చేయవలసి ఉన్నప్పటికీ, జిల్లాలో ప్రత్యేకమైన కార్యక్రమం కోసం, బాపట్లలో ఏర్పాటు చేయడమైనదని ఆయన తెలిపారు. దివ్యాంగులలో ఒక భాగం నిర్జీవమైనప్పుడు మరొక భాగం దృఢత్వాన్ని సంతరించుకుంటుందని ఆయన తెలిపారు. జిల్లాలో 25 భవిత సెంటర్లు ఉన్నాయని, ఆర్టిజం సెంటర్ ను బాపట్ల జిల్లాలో ఇదే ఆవరణలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాకు మూడు ఆటిజం సెంటర్లు వస్తున్నాయని ఆయన తెలిపారు.అలింకో కేంద్ర ప్రభుత్వ సంస్థ ద్వారా క్యాంపులు ఏర్పాటు చేసి వారికి ఉన్న పరిస్థితిని అర్థం చేసుకొని పరికరాలు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో ఉన్నటువంటి 32వేలమంది విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన పరికరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. విభిన్న ప్రతిభావంతులకు సంబంధించి కార్యాలయంలో ఫర్నిచర్ ఏర్పాటుకు, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ర్యాంపులు, ఆర్టీసీ బస్సుల్లో ఇబ్బంది లేకుండా సీట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సంఘం నాయకులు జ్యోతి బాబు,వివిధ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు గోగిన ఆదిశేషు, చల్లా రామయ్య, పిట్టల శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# వైభవంగా కనకదుర్గ భవాని అమ్మవారి నగరోత్సవం



చీమకుర్తి, మేజర్‌న్యూస్ : చీమకుర్తి పట్టణంలో శ్రీ కనకదుర్గ భవాని అమ్మవారి 35వ నగరోత్సవం వైభవముగా జరిగాయి. శ్రీ గంగా పర్వత వర్ధిని సమేత శ్రీ సాక్షి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం ఉదయం నుంచి శ్రీ కనకదుర్గ భవాని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో విశేషంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక గాంధీ నగర్ లోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం నుండి శ్రీ గంగా పర్వత వర్ధిని సమేత శ్రీ సాక్షి రామలింగేశ్వర స్వామి దేవస్థానం వరకు శ్రీ కనకదుర్గ భవాని అమ్మవారికి శుద్ధ అభిషేకజలం మేళ తాళాలతో 516 కలశాలతో మహిళలు ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఆలయ అర్చకులు సోమరాజుపల్లి కోటేశ్వర శర్మ, రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శనివారం రాత్రి శ్రీ కనకదుర్గ భవాని అమ్మవారి నగరోత్సవం కనుల పండువుగా జరిగింది. నగరోత్సవంలో చిన్నారులు భక్తిశ్రద్ధలతో దివ్యజ్యోతులు పట్టుకుని ఉత్సాహంగా.. ఉల్లాసంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భవాని స్వాములు , మాలలు ధరించిన స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యక్తి కాదు శక్తి





రేపల్లె మేజర్ న్యూస్‌బీ భారతదేశానికే కాదు ప్రపంచానికి మార్గదర్శకుడుగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నిలిచారని ప్రొఫెసర్ డాక్టర్ వీర్రాజు తెలిపారు. శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి పుష్కరించుకొని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బౌద్ధ ధామం నిర్వహించారు. అంబేద్కర్ భవనం నుంచి అంబేద్కర్ వాదులు అంబేద్కర్ యువత, యువజన సంఘ నాయకులు, కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తూ తాలూకా సెంటర్లోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి చేరుకొని ఆ మహనీయుని విగ్రహం ముందు బౌద్ధ గురువుచే వేదమంత్రాల సాక్షిగా సాంబ్రాణి ధూపంతో అత్యంత వైభవంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వీర్రాజు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యుత్తమ రాజ్యాంగాలలో ఒకటిగా పేరొందిన భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దిన శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ముఖ్యంగా దళితులు, వెనుకబడిన వర్గాలకు విద్య, హక్కులు, అవకాశాలు అందేలా ఆయన చేసిన పోరాటాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని తెలిపారు. మాజీ శాస్త్రవేత్త డాక్టర్ రఘు మల్లేపల్లి మాట్లాడుతూ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రపంచంలో అత్యంత సమగ్రంగా ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించే గ్రంథంగా నిలిచిన విషయాన్ని వారు ప్రస్తావించారు. ఎస్పీ మాతంగి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఓటు హక్కు విస్తరణలోనూ అంబేద్కర్ తీరని సేవ చేసినట్టు వారు గుర్తు చేశారు. మహిళలకు, వెనుకబడిన వర్గాలకు రాజకీయ శక్తి లభించేలా సమాన ఓటు హక్కును అందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. డా. అంబేద్కర్ జీవితమంతా సమాజంలోని ప్రతి వ్యక్తి గౌరవంతో, సమాన హక్కులతో జీవించే దేశాన్ని నిర్మించాలనే మహత్తర లక్ష్యానికి అంకితం అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నివాళులర్పించిన మోహిద్దీన్

కర్లపాలెం, మేజర్ న్యూస్: డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కర్లపాలెం ఐలాండ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అభ్యుదయ రైతు మోహిద్దీన్ బేగ్, దమ్మన్నవారిపాలెం గ్రామ మాజీ సర్పంచ్ కె.వరప్రసాద్, జనసేన పార్టీ నాయకులు మడసాని బాలాజీ,ఆంజనేయులు, కర్లపాలెం ఉప సర్పంచ్ అజీమ్ ఖాన్,కళాసిబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించిన వారిలో ఉన్నారు.



## శబరిమలయాత్రకు బయలుదేరిన మాలధారణ స్వాములు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన సిఎస్ పురం వి.ఆర్.నగర్ అయ్యప్పస్వామి దేవస్థానం నుండి శనివారం మాలధారణ స్వాములు పలువురు శబరిమల యాత్రకు బయలుదేరి వెళ్లారు.ఈసందర్భంగా దేవస్థానం పరిసరాలు మాలధారణ స్వాములు,భక్తులు, కుటుంబ సభ్యులతో సందడి నెలకొనగా దేవస్థానం తరపున మహాభో జనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణ టిడిపి అధ్యక్షుడు బత్తులవెంకటాద్రి,బత్తుల పూర్ణ, మాలధారణ స్వాములను మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, ప్రభుత్వ కనీసవేతనాల సలహామండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, గుంటిమడుగు శ్రీనివాసవర్మ, ఏ.రామకృష్ణంరాజు నాయకులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా అంబేద్కర్ 69 వర్ధంతి

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలో నివాళులర్పణ కార్యక్రమం సన్నాహకంగా జరిగింది. పట్టణంలోని అంబే ద్కర్ విగ్రహం వద్ద జై భీమ్ రావు భారత్ పార్టీ యర్రగొ ండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ దర్శి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి వినమ్రార్పణ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంబేద్కర్ తన జీవితాన్ని ప్రజాస్వామ్యం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం అంకితం చేశారని పేర్కొన్నారు.

## నిజామ్ సేవకు సలాం కొడుతున్న ప్రజానీకం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలు గ్రామంలో పేదలకు సాయం చేయాలని సంకల్పం ను శాసన సభ్యులు నరేంద్ర వర్మ రాజుచేసేసేవను ఆదర్శంగా తీసుకొని నిజామ్ ముందుకు సాగుతున్నారు. ఆయన చేసే సేవలు చూసి చందోలు గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చందోలు గ్రామంలో షేక్.నజీముద్దీన్ అనే వ్యక్తి నిత్యం దర్జీ గా జీవనం సాగిస్తూ ఉండేవాడు. గత నెలలో దర్జీ కి పక్షవాతం వచ్చింది. అప్పటి నుండి తన కుటుంబ జీవనం గడవటమే కష్టంగా మారింది. వీరి విషయం తెలుసుకున్న నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు నిజామ్ వారికి వచ్చిన కష్టాన్నీ మార్చుటానికి తన వంతు సాయం ఇష్టంగా చేశారు. వీరికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఆయన చేసిన సేవకు అక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా నిజామ్ మాట్లాడుతూ మనం ఏ పని చేసిన కష్టం భావిం చకుండా ఇష్టంగా చేయాలి అన్నారు. పేదలు కష్టాలు తెలుసుకొని ఇలా సేవ చేయటం ఇక అదృష్టం అన్నారు. ఇలా ఇబ్బందుల్లో ఉన్న ప్రజలకు స్వార్థం కోసం కాకుండా నిస్వార్థంగా ప్రతి ఒక్కరూ సాయం చేయాలి అని సూచిం చారు. చందోలు జిల్లా పరిషత్ చైర్మన్ అన్వర్ బేగ్,షేక్ సలీం, సయ్యద్ జునైద్,సలాం, అహందుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలియ అన్న సత్రం కార్యవర్గ సభ్యులుగా దివి



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: తెలు గుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు, ఆరుంబక వీవర్స్ సొసైటీ అధ్యక్షులు దివి రాంబాబు. అఖిల భారత భక్త మార్కండేయ పద్మ శాలియ అన్న సత్రం ధర్మకర్తల మండలి కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి సేవ చేసే భాగ్యం కలగటం నా అదృష్టంగా భావిస్తున్నా. నాపై నమ్మకం ఉంచి నాకు అప్పు చెప్పిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తారని ఆయన తెలిపారు. రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, మంత్రి సోదరులు అన గాని శివప్రసాద్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతా ఏడుకొండలు, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పి కుమార్ స్వామి, నీటి సంఘాల డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు ఎం ఆర్ కే మూర్తి, మండల రేషన్ డీలర్స్ అధ్యక్షులు నాగుల పున్నారావు, మండల పార్టీ కార్యదర్శి దివి శ్రీనివాసరావు, చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ కందుల వెంకటేశ్వరరావు, కొనకాల రవికిరణ్, మల్లాది రామకృష్ణ, సొంటి కోటయ్య, సొంటి సుబ్బయ్య, విశ్వం శెట్టి శ్రీనివాసరావు, విన్నకోటి రామారావు, పెనుమర్తి రత్తయ్య తదితరులు అభినందనలు తెలియజేశారు.

## గంజాయి కేసులో ముద్దాయిలు అరెస్ట్



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం గంజాయి విక్రయంపై వచ్చిన విశ్వసనీయ సమాచారాన్ని ఆధారంగా చేసుకుని, ఎస్ఐ భాగ్యరాజు ఆధ్వర్యంలో వెదులపల్లి విఆర్ఓ, స్టువర్టుపురం విఆర్వోలను వృక్షనగర్ ప్రాంతంలో దాడి నిర్వహించారు. దాడి సమయంలో మేద్రగుత్తి ప్రతాప్ అనే వ్యక్తి గంజాయి విక్రయిస్తుండగా గుర్తించారు. అదే సమయంలో సాయి హర్షద రెడ్డి అనే వ్యక్తి ప్రతాప్ నుండి గంజాయి కొనుగోలు చేసినట్టు నిర్ధారణ జరిగింది. దీంతో ఇద్దరినీ వెంటనే అదుపులోకి తీసుకుని విచా రించి VR సమక్షంలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసును దర్యాప్తు చేసి, కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఎస్ఐ భాగ్యరాజు మాట్లాడుతూవెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి, మత్తు బిళ్ళ, నాటు సారాయి వంటి నిషేధిత పదార్థాలను అమ్మేవారిపై, కొనుగోలు చేసేవారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు అవసరమైతే పీడీ యాక్ట్ అమలు చేస్తాం. అలాగే, ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం ఉన్నవారు ఎద్దులపల్లి పోలీసులకు తెలియజేయాలని, సమాచారదాత వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## ప్రతి సామాజికవర్గంకు రాజ్యాంగ ఫలాలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలాలు ప్రతి సామాజిక వర్గంకు సక్రమంగా అందుతున్నాయని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు అన్నారు. కర్లపాలెం బస్ స్టాండ్ వద్ద బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి కూటమి నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు శ్రీకృష్ణ,జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి ,మండల ఉపాధ్యక్షులు పి.చంద్రశేఖర్ రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ, గ్రామ పార్టీ అధ్యక్షులు పిట్ల వసంత రెడ్డి, చింతయపాలెం సొసైటీ చైర్మన్ మద్దిబోయిన తిరుపతయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు ఆట్ల బాలశంకర్రెడ్డి, కర్లపాలెం మాజీ సర్పంచ్ బొద్దుకురి విజయ,కుమ్మరికుంట దాస్,చిలకల సురేంద్ర, కట్టా సుజాత ,ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ సమానత్వం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ సమానత్వం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రచించిన రాజ్యాంగం వల్లనేనని అంబేద్కర్ సేవా సమైక్య మండల గౌరవ అధ్యక్షులు మందపాటి పరమానందకుమార్ అన్నారు. కర్లపాలెం ఐలాండ్ సెంటర్ లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 169 వ వర్ధంతి వేడుకలు అంబేద్కర్ సేవా సమాజం ఆధ్వర్యంలో నిర్వహించారు. అయన విగ్రహాన్నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పరమానందకుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సేవా సమాజం అధ్యక్షులు దనుంజయ్ రావు, గుడిపూడిజక్రయ్య, విజయరావు,పౌలు,కుమ్మరికుంట దాస్,మోహన్ రావు,పద్మారావు, షేక్ తాజుద్దీన్,అక్కల శ్రీనివాసరెడ్డి, ఇస్సాకు తదితరులు పాల్గొన్నారు.



## అన్ని వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

కర్లపాలెం, మేజర్‌న్యూస్: అన్ని వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని టీడీపీ సీనియర్ నాయకులు,యూనిట్ ఇంచార్జి మాడా శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామ సచివాలయం వద్ద డా. బి .ఆర్ .అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా గ్రామసచివాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు మునిపల్లే చిన్న, పంచాయతీ కార్యదర్శి, సచివాల సిబ్బంది పాల్గొన్నారు,కూటమి నాయకులు పాల్గొన్నారు.



## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం గ్రామ సచివాలయం వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామా సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి అం బేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్ర మంలో యూనిట్ ఇంచార్జి చీరాల శ్రీనివాసరెడ్డి,టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు రెడంకారెడ్డి, కార్యదర్శి మురళీకృష్ణారెడ్డి ,గ్రామస్తులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# అంబేద్కర్ రాజ్యాంగం అందరికీ అనుకరణీయం

**ఎన్జీవో హోంలో ఘనంగా డా. బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు - ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యేలు దామచర్ల, బిఎన్,**






ఒంగోలు, మేజర్‌న్యూస్: రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అందరికీ అనుకరణీయమని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. శనివారం ఒంగోలు ఎన్జీవో భవనంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో 69వ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని తీసుకొని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. చదువు ద్వారానే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని ఆయన ఆకాంక్షించారు. ఒంగోలు నగరంలో ఈపాటికి మూడు కోట్ల నిధులతో అంబేద్కర్ భవనాన్ని ఆధునీకరణ చేశామన్నారు. దీంతో పాటుగా మరో 75 లక్షలు రూపాయలతో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి అంబేద్కర్ జయంతి నాటికి సంసిద్ధం చేయాలన్నారు. మాదిగ సంక్షేమ భవనం లేదా జగ్జీవన్ రామ్ పేరుతో భవనాలను నిర్మించాలని సుజన్ మాదిగ ఎమ్మెల్యే జనార్ధన్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ జగ్జీవన్ రామ్ ఇద్దరు దేశానికి సేవ చేశారని వారి పేరున భవనాలు నిర్మించడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుందన్నారు. ఈపాటికి అంబేద్కర్ భవన ఆధునీకరణ పూర్తయిందని అదేవిధంగా మీరందరూ ఐక్యంగా ఉంటే జగ్జీవన్ రామ్ పేరున ఒంగోలు నగరంలో భవన నిర్మాణానికి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. దీంతో పాటుగా ఒంగోలు నగరఅభివృద్ధి పనులు శరవేగంగా నగర అభివృద్ధికి అందరూ తోడ్పాటు అందించాలని కోరారు. ఇంత పెద్ద ఎత్తున అంబేద్కర్ వర్ధంతి జరిపిన సుజన్ మాదిగను ప్రత్యేకంగా అభినందించారు. సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్‌కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ పుట్టిన కాలం మంచి రోజులని ఆయన రిజర్వేషన్లను సంపాదిస్తేనే ఈరోజు మేము ఎమ్మెల్యేలుగా అయ్యామన్నారు. అంబేద్కర్ గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని ఆయన మార్గాన్ని అనుసరించాలని కోరారు. రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, రాష్ట్ర మాల సంక్షేమ ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ నూకసాని బాలాజీలు ముందుగా తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలదండలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా రెవిన్యూ అధికారి బి.సిహెచ్. ఓబులేసు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ. అర్జున్ నాయక్, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగొర్ల వెంకట్రావు,ప్రముఖ కవి ఎజ్రా శాస్త్రి, కత్తి కళ్యాణ్, టిడిపి ఎస్సీ సీనియర్ నాయకులు కొమ్మూరి రవిచంద్ర, డాక్టర్లు చాపల వంశీకృష్ణ, రిచర్డ్స్, స్వచ్ఛంద సంస్థ ఆకురాతి అశ్విని కుమారి, బలగం రాదా, ఫిలిం డిస్టిబూటర్ వీరబోయిన రజిత, చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎమ్మెస్ పి ఎస్ ప్రతినిధులు గద్దే.త్యాగరాజు, కొలకలూరి విజయ్ కుమార్ తేళ్ల జయరాజ్, బండారు సురేష్ పొగడ్త నారాయణ కొలకలూరి బాలాజీ రావు, తదితరులు పాల్గొన్నారు.



## శాస్త్రీయ దృక్పథంతో రచనలు సాగాలి

**'జీవన్ నర్తనం' పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి కందుల దుర్గేష్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: సామాజిక వాస్తవంశాలకు దర్పణం పెట్టే విధంగా రచయితలు కవులు తమ రచనలు సాగించాలని, వారి రచనల్లో శాస్త్రీయ దృక్పథానికి అనుముగా రచనలు ఉండాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర టూరిజం సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అమరావతిలోని తన ఛాంబర్‌లో కొత్త పట్నానికి చెందిన ఆర్ భరద్వాజ రచించిన జీవన నర్తనం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రచయితలు సమాజంలోని వాస్తు యొక్క అంశాలను దృష్టిలో ఉంచుకొని శాస్త్రీయ దృక్పథంతో రచనలు సాగించాలని ఆశించారు రచనలు ప్రజలను విజ్ఞానవంతులుగా చేయాలని అంతేకానీ మూఢనమ్మకాలు చాందసవాదాలను పెంపు చేయరాదని అసత్యాలను ప్రచారం చేయరాదని పేర్కొన్నారు కూటమి ప్రభుత్వం కళాకారులకు రచయితలకు తగిన ప్రోత్సాహం ఇస్తుందని ఆయన పేర్కొన్నారు భరద్వాజ రూపొందించిన జీవన నర్తనం పుస్తకాన్ని సమగ్రంగా పరిశీలించిన రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ప్రదర్శితమైన నాటికలను సంకలనంగా తేవడం బావుందన్నారు. ప్రతి ఇంటి లైబ్రరీలో ఇటువంటి పుస్తకాలు ఉండటం అవసరమన్నారు. రచయిత భరద్వాజ మాట్లాడుతూ తనచే రచించబడి రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ప్రదర్శించి వివిధ కళాపరిషత్తుల్లో బహుమతులు పొందిన 6 అత్యుత్తమ నాటికలను సంకలనంగా రూపొందించి జీవనన్నట్టనం అనే పేరుతో సంకలనాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాజశేఖర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నెక్స్ట్ జెన్ బాలోత్సవ్ ప్రారంభం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని నెక్స్ట్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో వైభవంగా నెక్స్ట్ జెన్ బాలోత్సవం ప్రారంభం అయ్యింది. 90కిపైగా విద్యా సంస్థల నుండి వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన సుమారు 1100 మంది విద్యార్థులు పాల్గొననున్నారు. బృహత్ కార్యక్రమము ప్రముఖ సంగీత విద్వాంసులు, గిన్నిస్‌వరల్డ్ బుక్ రికార్డ్ గ్రహీత అయిన డా. గజల్ శ్రీనివాస్‌చే ప్రారంభించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన గజల్ శ్రీనివాస్ జనవరి నెలలో ప్రారంభం కాబోతున్న మూడవ అంతర్జాతీయ తెలుగు సమ్మేళనంలో నెక్స్ట్ జెన్ విద్యార్థులకు ప్రదర్శన కల్పిస్తానని, అదే విధంగా ఈ పాఠశాల యాజమాన్య సహకారంతో రెండువేల మంది విద్యార్థులతో ఒక అంతర్జాతీయ ప్రపంచ బాలల సమ్మేళనం ఒంగోలులోనే నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. నిన్నటి కార్యక్రమంలో మొత్తం పందొమ్మిది అంశాలలో పోటీలు నిర్వహించబడ్డాయి. మరి కొన్ని అంశాలు ఈ రోజు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలియజేసారు. కార్యక్రమములో స్కూల్ యాజమాన్య ప్రతినిధులయిన డా. కె.మురళీధర్ రెడ్డి, కే.శ్రీకాంత్ బాబు, అరవింద, శ్రీవిద్య, ప్రిన్సిపాల్ డా.ఆర్.ఎల్.వి రమేష్‌తో పాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ




సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని మక్కెన వారి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదే పాఠశాలలో పూర్వం చదువుకొని ఇప్పుడు అక్కడే ఉపాధ్యాయులుగా పని చేస్తున్న ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులకు సొంత ఖర్చులతో యూటీఎఫ్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాసిం సైదులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తన్నీరు శ్రీనివాసరావు ధూపాటి పాపయ్య లెక్క పోగు నరేంద్ర కుమార్ ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు వీరు గత ఐదు సంవత్సరాలుగా 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు

# 8న క్విస్‌లో 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్' 2025 గ్రాండ్ ఫినాలే

- వర్చువల్‌గా పాల్గొననున్న ప్రధాని నరేంద్ర మోడి
- వివిధ రాష్ట్రాల నుంచి రానున్న 20 క్రీడా టీమ్‌లు
- మీడియాతో విద్యాసంస్థల అధినేత సూర్యకల్యాణ్‌చక్రవర్తి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్, అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) జాతీయ స్థాయిలో ఈ నెల 8, 9వ తేదీ స్టార్ట్ ఇండియా హ్యాకథాన్ - 2025 (ఎస్ఐహెచ్-2025) నిర్వహించనున్నారు. 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్' 2025 సాఫ్ట్ వేర్ ఎడిషన్ ఫైనల్ పోటీలకు ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్‌కళాశాల ఆతిథ్యం ఇవ్వనుందని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి తెలియజేశారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సూర్య కల్యాణ్ చక్రవర్తి శనివారం ప్రారంభించారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ కి క్విస్ ఇంజనీరింగ్ కళాశాల మూడోసారి ఆతిథ్యం ఇస్తుందని తెలియజేశారు. గతంలో హార్డ్ వేర్ ఎడిషన్, సాఫ్ట్ వేర్ ఎడిషన్ నిర్వహించామని ఈఏడాది సాఫ్ట్ వేర్ ఎడిషన్ కి ఆతిథ్యం ఇస్తున్నామన్నారు. క్విస్ కళాశాలకు మూడోసారి అవకాశం ఇచ్చినందుకు ఐఏసీటీఈ, విద్యామంత్రిత్వశాఖ ఇన్నోవేషన్ సెల్‌కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఏపీలో కేవలం మూడు కాలేజీలను మాత్రమే కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిందని, దానిలో తమ కళాశాల ఒకటి అని ఆయన అన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి 20 టీమ్ లు ఈ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ లో పాల్గొని నాలుగు ప్రాబ్లమ్ స్టేట్మెంట్లకు పరిష్కారాలు కనుక్కుంటారని అన్నారు. క్విస్ తోపాటు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లోని మరో 60 విద్యాలయాలు, ఐఐటీల్లో జరిగే ఈ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌లో ప్రధాని నరేంద్రమోదీ 8వ తేదీ వర్చువల్‌గా విద్యార్థులతో మాట్లాడతారని చెప్పారు. వికసిత భారత్, ఆత్మ నిర్భర భారత్, మేక్ ఇన్ ఇండియా లక్ష్యంగా ఇన్నోవేషన్ తదితర అంశాలపై ప్రధాని మాట్లాడనున్నారని, విద్యార్థులకు ప్రధాని మోడీ చేసే సూచనలు వినేందుకు తమ విద్యార్థులు ఎదురుచూస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ఎస్ ఐ హెచ్ 2025 క్విస్ నోడల్ సెంటర్ కన్వీనర్ డాక్టర్ డి. బుజ్జిబాబు, కో - కన్వీనర్ డాక్టర్ భార్గవ్, వివిధ విభాగాల హెచ్ వోడీలు, డీన్ లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

**8160 మంది పోటీదారులు...**

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025 కోసం దేశవ్యాప్తంగా 1,42,715 టీమ్ లు తమ ఐడియాలతో ముందుకు వచ్చారు. వారిలో 1360 టీమ్ లను ఫైనల్స్ కు ఎంపిక చేశారు. మొత్తం 60 నోడల్ సెంటర్లలో దాదాపు 8160 మంది పోటీ పడనున్నట్లు ఏఐసీటీఈ ప్రకటించింది. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ లక్ష్యంగా వివిధ రాష్ట్రాల విద్యార్థులను వేర్వేరు రాష్ట్రాల్లోని నోడల్ సెంటర్లకు పంపేలా చర్యలు తీసుకున్నారు. ఒక జట్టుగా ప్రాబ్లమ్ స్టేట్ మెంట్లపై పరిష్కారం చూపనున్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి గొట్టిపాటి



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని కొప్పరం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త గుంజి హనుమంతరావు ఇటీవల గుండె జబ్బుతో మృతి చెందక విషయం తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి సీనియర్ నాయకులు చేవూరి వాసు రెడ్డి కంచేటి మురళి పసుపులేటి కోటేశ్వరరావు స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వెల్లంపల్లి, విశ్వనాథపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం విశ్వనాథపురం వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మేకల వల్లరాజు యాదవ్ పొగాకు బోర్డు చైర్మన్ జయంతి బాబు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ హరినాథ్ మండల వ్యవసాయ శాఖ అధికారి సంగమేశ్వర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. నాణ్యమైన వరి ధాన్యం క్వింటాలకు 2380 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని ధాన్యాన్ని అమ్ముకునే రైతులు వరి పండించిన భూమిని ఈక్రాప్ చేయించుకుని ఉండవలెనని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చేటప్పుడు పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డు విధిగా తెచ్చుకోవాలని జయంతి బాబు అన్నారు. ధాన్యం విక్రయించే రైతులకు కాళీ గోతాలు కూడా ప్రభుత్వమే ఇస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహకారాన్ని రైతులు ఈ అవకాశాన్ని చేఱ అవకాశాన్ని సద్వినియోగం చేసు మండల పార్టీ కన్వీనర్ పోలరాజు మండల పార్టీ కన్వీనర్ వలరాజుయాదవ్ అన్నారు. వీరితోపాటు పులిసంఅన్నారు వీరితోపాటు పులిసం పార్టీ నాయకులు సైదావలి పార్టీ నాయకులు గ్రామ రైతులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. సైదావలి, గ్రామ రైతులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## పాఠశాలకు కలర్ ప్రింటర్ బహుకరణ

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని డిజిపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన దొంగరి వెంకటసుబ్బయ్య కుమారుడు దొంగరి సుబ్బారావు(సాఫ్ట్ వేర్ ఇంజనీర్) కలర్ ప్రింటరును బహుకరించారు.ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి ప్రతిఒక్కరు సహకరించాలని అని తెలిపి ప్రింటర్ అందజేసిన దాతలుకు పాఠశాల తరపున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు వెంకటసుబ్బయ్య, ప్రధానోపాధ్యాయుడు పి.యం.రసూల్, జి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ సిబ్బంది, డీలర్ శ్రీహరి, ఏ.మల్లికార్జున, బాలకొండయ్య, జి.రోశయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.



## డిఈని సన్మానించిన టిడిపి నాయకులు

దరిశి, మేజర్‌న్యూస్: దర్శి పంచాయతీరాజ్ శాఖ డీఈ మాధవరెడ్డిని టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. మాధవరెడ్డి బల్లికురలో ఏఈగా పనిచేస్తూ పదోన్నతపై పంచాయతీ రాజ్ శాఖ డిఈగా పదోన్నతపై దర్శి కి బదిలీ అయ్యారు. ఆయనను పట్టణ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న, తెలుగు యువత అధికార ప్రతినిధి గుర్రం బాలకృష్ణ పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.




## సిఐను కలిసిన జడ్పిటిసి కస్తూరిరెడ్డి

కనిగిరి, మేజర్‌న్యూస్: నూతనంగా కనిగిరి సిఐ గా బాధ్యతలు స్వీకరించిన ఉప్పు శ్రీనివాసులు ను కనిగిరి జడ్పిటీసి ,మండల వైసిపి అధ్యక్షులు మడతల కస్తూరిరెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు .ఏఎంసీ మాజీ చైర్మన్ సాల్మన్ రాజు ,పోలక సిద్దారెడ్డి ,శ్రీహరిరెడ్డి ,మార్తాల వెంకటేశ్వర్రెడ్డి ,మల్లెల నాగేంద్రరెడ్డి ,మిట్ట రమేష్ రెడ్డి ,పిల్లి రఘురామారెడ్డి ఉన్నారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షణ ప్రజాస్వామ్య వాదుల బాధ్యత




కనిగిరి, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యక వాదులు, ప్రజల బాధ్యతని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపిపి దంతులూరి ప్రకాశం, అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర నాయకులు చదలవాడ బాల గురవయ్య, బి టి ఏ రాష్ట్ర నాయకులు చీమలదిన్నె వెంగయ్య, బి టి ఏ జిల్లా అధ్యక్షులు దద్దాల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం కనిగిరిలో అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకొని ఒంగోలు బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజల హక్కులను కాపాడుతుందని అటువంటి రాజ్యాంగాన్ని నేటి పాలకులు విస్మరించి కొత్త ఏజెండాలతో వారి ఆలోచనకు అనుగుణంగా అమలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలోమాజీ బి టి ఏ నాయకులు డి శివకోశయ్య,బీసీ ఐక్యవేదిక నాయకులు, మాల జేఏసీ జిల్లా నాయకులు కల్వకురి శాంతరాజ్, పల్లా మాలకొండ రావు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, కోమటికుంట్ల బాబురావు ఎక్స్ ఆర్మీ, చింతలపూడి వెంకటేశ్వర్లు, బిసి నాయకులు చింతలపూడి తిరుపాలు నాయిబ్రాహ్మణ నాయకులు, షేక్ పీరా ఎఐయుటియూసి నాయకులు గొర్రె ముచ్చు రామారావు సిపిఐ మండల కార్యదర్శి, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దమ్ము కేశవ, గుటిపాటిపల్లి ఎంపిటిసి పాపపత్తిని నాగేశ్వర రావు వీ ఆర్ వో కలుకూరి వెలుగొండయ్య రిటైర్డ్ ఉపాధ్యాయులు పందిటి చిన్న కొండయ్య, భాను అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎరజాల బాల నారాయణ ,ప్రకాశం జిల్లా మాలల జేఏసీ ఉపాధ్యక్షులు కలవకూరి శాంతరాజు జిల్లా జేఏసీ నాయకులు, స్వర్ణ యానాది, దార కొండయ్య,జొన్నలగడ్డ చిన్న వెంకటయ్య, రిటైర్డ్ పోస్ట్ మాష్టర్ కుదారి కొండయ్య, కనిగిరి నియోజకవర్గం మాలల జేఏసీ అధ్యక్షులు కొటికల బాల బాదుర్ల ప్రధాన కార్యదర్శి ,కోట పాటి రమణ ఆత్మకూరు బాలయ్య పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: నరసరావుపేట లో శనివారం ముండ్లమూరు మండలంలోని మారెళ్ల గ్రామానికి చెందిన చింతలపూడి శ్రావణి అనారోగ్య కారణం చే బైపాస్ సర్జరీ అవసరం అని డాక్టర్లు తెలుపగా ఆ విషయం ను దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్. గొట్టిపాటి లక్ష్మీ దృష్టికి తీసుకు వెళ్లారు. డాక్టర్ లక్ష్మీ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 5,00,000 రూపాయలుఎల్. ఓ.సి చెక్కును దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. డా. లక్ష్మీతో పాటు కురిచేడు మండల పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర కుమ్మరి, శాలివాహ డైరెక్టర్ పిడతల నెమిలయ్య పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి చంద్రబాబు భరోసా




తాళ్ళూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యానికి చంద్రబాబు పెద్దపీట వేశారని ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మండలం లోని ప్రజా దర్బార్ సభ వేదిక వద్ద మండలం లోని 18 మంది లబ్దిదారులకు 7,98,087 రూపాయల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పంపిణీ చేసారు. డాక్టర్ లక్ష్మీ తో పాటు మండలం లోని అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు మేదగం వెంకటేశ్వర్రెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి బి.ఆర్.అంబేద్కర్



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి పుల్లలచెరువులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం అంబేద్కర్ యూత్ నాయకులు గొట్టెముక్కుల.అంజిబాబు, గుంటి.శ్రీను మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించామన్నారు. అంబేద్కర్ అందరికీ సమాన విద్య,ఆరోగ్యం,ఉపాధి, రక్షణ, నివాసం, భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. .కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, ఏడుకొండలు, మాలల ఐక్యవేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం స్థానిక దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి ఎస్సీ సెల్ టిడిపి నాయకులు టి. నరసింహారావు, కోతి కోటేశ్వరరావు, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు దాసరి వెంకటేశ్వర్లు, జజ్జర దేవదాస్, సిహెచ్. చేజర్లయ్య , మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు అట్లూరి అశోక్, ఎమ్మార్పీఎస్, ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.




## సౌత్ జోన్ వాలీబాల్‌కు డిగ్రీ విద్యార్థి ఎంపిక

ఉలవపాడు, మేజర్‌న్యూస్: సౌత్ జోన్ వాలీబాల్ పోటీలకు స్థానిక జి.వి.యస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి కొమారి గణేష్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎల్.సుధారాణి,పి.డి కే.ప్రదీప్ శనివారం తెలిపారు. ఈనెల 5,6 తేదీల్లో కె.ఆర్.కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల,అద్దంకి నందు జరిగిన ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయ పరిధి లోని అంతర కళాశాల వాలీబాల్ పోటీల్లో చూపిన ప్రతిభ ఆధారంగా ఎంపిక చేశారు.ఈనెల 10 నుండి 14 వర కు జె.యన్.టి.యూ కాకినాడలో జరిగే జాతీయ స్థాయి సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీ ల్లో ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం వాలీబాల్ టీమ్ కి గణేష్ ప్రాతినిధ్యం వహిస్తాడు. కళాశాల ప్రిన్సిపాల్,పిడి,అధ్యాపక,అధ్యాపకేతర బృందం గణేష్ ను అభినందించారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు దళిత రత్న అంబేద్కర్ రత్న కాటమాల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కందులాపురం సెంటర్లో మరియు ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి కంభం ఎంపీడీవో వీరభద్రా చారి ఎంపీపీ తులసమ్మ, కందులాపురం సర్పంచి రజని, డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి, దళిత నాయకుడు కటికల భాస్కర్, ఎస్సీ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ మెంబర్స్ లక్క శ్రీనివాసులు, లింగయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.








# డా.బి.ఆర్.అంబేద్కర్ చూపిన మార్గంలో నడుద్దాం

## ఒంగోలులో అంబేద్కర్ 69వ వర్ధంతిలో నివాళులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ :

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు ఒంగోలులో అట్టహాసంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, రాజకీయ పార్టీ కార్యాలయాల్లో, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఒంగోలు లోని అంబేద్కర్ విగ్రహాలు, చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.

**మాల మహానాడు ఆధ్వర్యంలో....**

మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ముందుగా నగరంలోని మాత శిశు వైద్యశాలలో బాలింతలకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.

**ఆంధ్రకేసరి యూనివర్శిటిలో....**

ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు శనివారం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఉపకులపతి ప్రొఫెసర్ డి. వి. ఆర్ మూర్తి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రకేసరి యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ బి హరిబాబు, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ యన్. నిర్మలమని, జీ సోమశేఖర సీఈ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్, నిర్వహణ సమన్వయకర్త ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవకుమార్‌లు మాట్లాడుతూ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం అన్నారు.

**భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో....**

రాజ్యాంగం అమలులోకి వచ్చి 75ఏళ్లు గడిచినా నేడు దేశ ప్రజాస్వామ్యం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొం టోందని కేవిపిఎస్ నాయకులు చీకటి శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం గాంధీనగర్‌లోని భగత్‌సింగ్ విజ్ఞానకేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన స్మరణ సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**కెవిపిఎస్ ఆధ్వర్యంలో....**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ప్రకాశం జిల్లా బృందం ఒంగోలులోని హెచ్‌సిఎం సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్ మాట్లాడుతూ దేశంలో కొనసాగుతున్న ప్రస్తుత పరిస్థితులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వేశపోగు మోజేష్, కేవిపియస్ నాయకులు దిడ్లనారాయణరావు, గూడవల్లి వెంకటేశ్వర్లు, గద్దలలాజర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**దళిత సంఘాల ఆధ్వర్యంలో....**

దళిత సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు పత్రా బంగారం ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ ఎదురు వున్న అంబేద్కర్ కాంస్య విగ్రహం వద్ద అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. దళిత సంఘాల ఐక్య వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ చప్పిడి వెంగళరావు అధ్యక్షతన వహించారు. ముఖ్య అతిథులుగా దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్ర, డిఆర్వో ఓబులేసు, దళిత సంఘాల నేతలు పాల్గొని అంబేద్కర్‌కి ఘన నివాళులర్పించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు



**వాహనాల వేగ నిరోధణకు చర్యలు**

**ప్రజలకు రోడ్డు నియమాల పట్ల అవగాహన**

**ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాలు**

సంతమాగులూరు మేజర్‌న్యూస్: రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు బాపట్ల జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ తెలిపారు పరిమితికి మించి వేగంతో వాహనాలు నడపటం ప్రమాదకరమని ఆయన అన్నారు మండలంలోని అడ్డరోడ్డు జంక్షన్లో ( పుట్టా వారి పాలెం అడ్డ రోడ్డు ) గడచిన రెండు నెలల కాలంలో 26 ప్రమాదాలు జరిగినట్లు చాలామంది వాహన చోదకులు మృత్యువాత పడ్డట్లు ఆయన తెలిపారు అడ్డ రోడ్డు జంక్షన్ నుండి ప్రతిరోజు వందల సంఖ్యలో వాహనాలు వెళ్తున్నాయని ముఖ్యంగా తెలంగాణ కర్ణాటక రాష్ట్రాలకు వెళ్లే రహదారి కావడంతో ప్రమాదాల సంఖ్య పెరిగిందని వేగ నిరోధకాలం ఏర్పాటు చేసుకోవడం ప్రజలకు వాహన చోదకుల కు రవాణా చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు గడచిన రెండు నెలల కాలం పరిశీలిస్తే జిల్లాలోనే అత్యధిక ప్రమాదాలు జరిగిన ప్రాంతంగా పుట్ట వారి పాలెం అడ్డా రోడ్డు జంక్షన్ నమోదైనట్లు ఆయన తెలిపారు ప్రధానంగా పాత మాగులూరు అడ్డ రోడ్డు జంక్షన్ మరియు కొమ్మాలపాడు కూడలి ప్రాంతాలలో పోలీసు వారు తీసుకున్న భద్రత చర్యలను ఆయన పరిశీలించారు ఇంకా తీసుకోవాల్సిన భద్రత చర్యలపై స్థానిక సీఐ వెంకటరావుకు ఎస్సై పట్టాభి రామయ్య లకు ఎస్పీ ఉమామహేశ్వర్ పలు సూచనలను చేశారు జిల్లాలోని జాతీయ రాష్ట్రీయ ఆర్ అండ్ బి రోడ్లపై గత మూడు సంవత్సరాలుగా ఏ ఏ ప్రాంతాలలో ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నవి గుర్తించామని ఆ ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా నిర్ధారించి వేగ నిరోధకాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు ప్రమాదాలు జరిగిన ప్రాంతాలలో ప్రమాదం జరిగిన తీరు వాహన సామర్థ్యం తో పాటు ఆ ప్రాంతాలలో ఇంజనీరింగ్ విభాగాలలో ఏమైనా లోపాలు ఉన్నాయా అనేది కూడా పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు జిల్లాలోనే అత్యధిక ప్రమాదాలు అడ్డరోడ్డు జంక్షన్ వద్ద జరుగుతున్నాయని అవి కూడా అనంతపురం గుంటూరు రహదారిపై జరుగుతున్నాయని వాటిని నివారించేందుకు జిల్లా రవాణా సేఫ్టీ అధికారులు ఇతర యంత్రాంగాలతో చర్యలు చేపట్టే విధంగా ఆదేశాలు జారీ చేశామని తెలిపారు ఇంకా ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి రామాంజనేయులు సంతమాగులూరు సిఐ వెంకటరావు ఎస్సై పట్టాభి రామయ్య ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ముసాయిదా విత్తన, విద్యుత్ బిల్లులను ఉపసంహరించుకోవాలి

**8, 9, 10 తేదీల్లో గ్రామాల్లో నిరసనలను జయప్రదం చేయాలి**

**మీడియాలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు పిలుపు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశీయ రైతాంగానికి హాని కలిగించే 2025 ముసాయిదా విత్తన బిల్లును, విద్యుత్ బిల్లును వెంటనే ఉపసంహరించు కోవాలని సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈనెల 8, 9, 10వ తేదీల్లో ముసాయిదా రెండు బిల్లులను గ్రామీణ రైతాంగం తగుల పెట్టి తమ నిరసనలు తెలపాలని పిలుపునిచ్చారు. ఒంగోలులోని ఎల్బీజీ భవనంలో సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో మీడియా సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2025 విత్తన బిల్లు, విద్యుత్ బిల్లుల ముసాయిదా ప్రకటించి ఈనెల 11వ తేదీ లోపు అభిప్రాయాలు తెలపాలని కోరిందన్నారు. అమెరికాతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్కు సిద్ధమవుతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ప్రకటించడం పట్ల దేశీయ రైతాంగాన్ని మోసం చేసే కుట్ర దాగి ఉన్నట్లు అర్థమవుతుందన్నారు. అమెరికా, ఐరోప విత్తన కార్పొరేట్ సంస్థల జన్యు మార్పిడి విత్తనాలను ఎలాంటి ఆంక్షలు లేకుండా, కఠిన చట్టాలు లేకుండా, చర్యలు లేకుండా ఉచితంగా దిగుమతి చేసుకునే వెసులుబాటు కలిగిస్తూ దేశీయ రైతాంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టి వేస్తుంది అన్నారు. రైతులు సాంప్రదాయ విత్తనాలపై తమ హక్కును కోల్పోతారన్నారు. నకిలీ విత్తనాల బారినపడి తీవ్రంగా నష్టపోతారన్నారు. కేంద్రం వెంటనే రెండు ముసాయిదా బిల్లులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాల పరిధిలో ఉన్న వ్యవసాయ రంగాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకొని ఫెడరల్ విధానానికి విఘాతం కలిగిస్తుందన్నారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వంత పాడటం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. దేశీయ రైతాంగ ప్రయోజనాలను దెబ్బతీసే, ఆత్మహత్యలకు దారి తీసే రెండు ముసాయిదా బిల్లులను తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

# మార్కాపురం జిల్లా చేయడం అభినందనీయం



పొదిలి, మేజర్‌న్యూస్: వెనుకపడ్డ ప్రాంత మైన మార్కాపురంను జిల్లా చేయడం అభినందనీయమని పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. మార్కాపురం ను జిల్లాగా ప్రకటిం చడం పట్ల శనివారం మండలంలోని కంబాలపాడు గ్రామంలో టిడిపి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిలు తమ మాటకు కట్టుబడి మార్కాపురంను జిల్లా చేశారన్నారు. దీంతో వెనుకబడ్డ మార్కాపురం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. అందుకు కృతజ్ఞతగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చిత్రపటా లకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఇమామ్ సాహెబ్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరి కుంట్ల అనిల్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, యువ నాయకులు ఆవులూరి కోటప్ప నాయుడు, విద్యుత్ కాంట్రాక్టర్ తానికొండ వెంకటరావు, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున , టిడిపి నాయకులు పాల్గొన్నారు.